శ్రీరస్తు శుభమస్తు అవిఘ్నమస్తు
శ్రీ బాల గాయత్రి బ్రాహ్మణ వధూవరుల సమాచార కేంద్రము, విజయవాడ.
ఆర్గనైజర్ : యమ్. ఎన్. వి. సూర్యనారాయణ మూర్తి,
23-36/1-16, అయ్యప్పటవర్స్, GF-1 మెయిన్‌రోడ్డు, శ్రీనగర్, సత్యనారాయణపురం, విజయవాడ.
ప్రతీ ఆదివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు మధ్యాహ్నం 3 నుండి సాయంత్రం 5 గంటల వరకు వధూవరుల సమాచారము కొరకు సంప్రదించగలరు.
98490 15042

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM

Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

RNI No.52722/90 సంపుటి : 32 సంచిక : 236 విశాఖపట్నం, 7 జూలై 2022 గురువారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

Circulated at Visakhapatnam, Hyderabad, Vijayawada, Guntur, Tirupati, East Godavari, West Godavari, Kadapa, Nellore, Srikakulam, Vizianagaram, Yanam, Bhubaneswar, Raipur

మీకు ఆస్తి ఉండి
తగినంత రుణ సదుపాయం
పొందలేక పోతున్నారా?
ఉచిత సలహాలకై మమ్మల్ని
సంప్రదించండి
6303988189

## మంత్రి ముత్యాలనాయుడు ఆధ్వర్యంలో డీఆర్‌డీఏ వర్క్‌షాప్



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతిష్ఠాత్మకమైన నవరత్నాలలో సుమారు నాలుగు పథకాలు "సెర్ప్ సంస్థ" ద్వారానే అమలు అవుతున్నాయని పంచాయితీ రాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖా మాత్యులు బూడి ముత్యాలనాయుడు అన్నారు. బుధవారం స్థానిక దసపల్లా హోటల్ లో జరిగిన డి.ఆర్.డి.ఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ల వర్క్ షాప్ సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం సెర్ప్ సంస్థకు ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని, నిరుపేదల అభ్యున్నతికి, వారి ఆర్థిక పరిపుష్టి కొరకు అహర్నిశలూ పనిచేస్తుందన్నారు. మహిళలు ఎక్కడైతే అభివృద్ధి చెందుతారో అక్కడ కుటుంబాలు కూడా ఆర్థికంగా అభివృద్ధి చెందుతాయన్నారు. ఇప్పటి వరకు రాష్ట్ర ముఖ్యమంత్రి గారు మహిళా సాధికారతకు సుమారుగా కోటి మంది స్వయం సహాయక సంఘ మహిళలకు రూ.1.50 లక్షల కోట్లు ఖర్చు చేయడం జరిగిందన్నారు. మహిళల అభివృద్ధికి ఆర్థిక సహాయం చేయడమే కాకుండా, వివిధ దిగ్గజ సంస్థలతో ఒప్పందాలు చేసుకొని మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దుటకు ఈ ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వం స్త్రీ నిధి ప్రవేశ పెట్టిన తర్వాత అక్కాచెల్లమ్మలకు మరింత ఆర్థిక మద్ధతు అందుతుందన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతీ పేద మహిళను సంఘాలలో చేర్చి వారికి శిక్షణనిస్తూ సంఘ నిర్వహణపై అవగహన కలిగించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

26 జిల్లాల ప్రాజెక్ట్ డైరెక్టర్ లు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి సిబ్బంది యొక్క పనితీరును మరియు క్షేత్ర స్థాయిలో జరుగుతున్న సంక్షేమ కార్యక్రమాల పనితీరును అంచనావేయాలన్నారు . జిల్లా సమాఖ్య సమావేశాలను క్రమం తప్పకుండ నిర్వహిస్తూ సంబంధిత సిబ్బంది అనగా (DPMs, APMs, CCs మరియు VOA) తో ప్రభుత్వం నిర్వహించే పథకాల గూర్చి సభ్యులందరికీ పూర్తి అవగహన కల్పించి, పథకాలు అందరికి అందేలా చర్యలు తీసుకోవలసినదిగా ఆదేశించారు. సెర్ప్ సంస్థ సంక్షేమ కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించి జీవనోపాధిని అధిక మొత్తములో కల్పించడంలో ప్రభుత్వానికి రెండు విభాగాలలో ఇండియన్ గోల్డ్ స్కాచ్ అవార్డు వచ్చినందున సంతోషం వ్యక్తం చేసారు. ఇటువంటి వర్క్ షాప్ లు ఆరు నెలలకొకసారి వివిధ ప్రాంతాల్లో నిర్వహించి, ఈ సంస్థ మరింత అభివృద్ధి మార్గంలో అడుగులు వేసేందుకు అందరూ కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా ఆయా రంగాలలో ఉన్న దిగ్గజ

(మిగతా 2లో)

## కోవిడ్, డెంగ్యూ, మలేరియా వ్యాధుల నియంత్రణపై కలెక్టర్ సమీక్ష



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): జిల్లాలో కోవిడ్ కేసులు పెరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున వైద్యాధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం కలెక్టరేట్ సమావేశ మందిరం లో జిల్లాలో కోవిడ్, డెంగ్యూ, మలేరియా కేసులు సంఖ్య, వ్యాధి నిర్ధారణ, పరీక్షల నిర్వహణ, చికిత్స తదితర అంశాలపై వైద్యాధికారులతో సమీక్ష నిర్వహించారు. ముందుగా కోవిడ్ వ్యాధిపై సమీక్షిస్తూ జిల్లాలో నిన్న జరిపిన 550 పరీక్షలకు గాను 109 కేసులు 25 శాతం పాజిటివిటీ తో నమోదు కావడం జరిగినట్లు తెలియజేశారు. ఎటువంటి తీవ్ర లక్షణాలు లేని సాధారణ కేసులు నమోదు కావడం జరిగినట్లు తెలియజేశారు. ఎటువంటి మరణాలు నమోదు కాలేదన్నారు. కేసుల పెరుగుదల దృష్ట్యా కోవిడ్ జన్యు శ్రేణి వివరాల సేకరణ పరిధి పెంచాలన్నారు. జిల్లాలో ఉన్న అన్ని గ్రామ, పట్టణ ఆరోగ్య కేంద్రాలు, ఏరియా, జిల్లా ఆసుపత్రులలో అన్ని అనుమానిత కేసులను వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయాలని ఆదేశించారు.. జిల్లాలో సరిపడా అన్నిరకాల కోవిడ్ మందులు, టెస్టింగ్ కిట్స్, హోమ్ ఐసోలేషన్ కిట్స్, ఆక్సీజెన్ సిలిండర్లు, కాన్సన్ట్రేటర్స్ ఉన్నాయని అన్నారు. కేజీహెచ్ లో 100 బెడ్స్ సిద్ధం చేయాలని కె.జి.హెచ్. సూపరింటెండెంట్ కు సూచించారు. కొత్తగా ఏర్పాటు చేసిన అన్ని ఆక్సిజన్ ప్లాంట్స్ నిర్వహణ పరిశీలన గావించాలని, కచ్చితంగా పని చేసే స్థాయిలో ఉండాలని ఆదేశించారు.కోవిడ్ విషయంలో వైద్యాధికారులు, ల్యాబ్ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండి తగు రీతిలో స్పందించాలన్నారు. కోవిడ్ కి సంబంధించిన సహాయం, సమాచారం కోసం 104 నంబర్ కు కాల్ చేసి వివరాలు పొందవచ్చని తెలియజేశారు. ప్రజలందరూ మాస్కు ధరించాలని, భౌతిక దూరం పాటించాలని, సానిటైజర్ వినియోగించాలని కోరారు . అదేవిధంగా

(మిగతా 2లో)

## అసెంబ్లీ ప్రాంగణంలో రాష్ట్రపతి ఎన్నికకు పోలింగ్




శాసన సభ వర్షాకాల సమావేశాలను నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సమాయత్తం అవుతోంది. ఈ నెల 19 నుంచిఈ సమావేశాలు నిర్వహించేందుకు షెడ్యూల్ సిద్ధం చేస్తోంది. ఐదు రోజుల పాటు నిర్వహించేందుకు సంబంధిత ఏర్పాట్లు చేస్తోంది. ఈ నెల18న రాష్ట్రపతి ఎన్నికలకు సంబంధించిన పోలింగ్ ఇక్కడి అసెంబ్లీ ప్రాంగణంలోనే జరగనుంది. ఇక్కడే మన ఎంపీలూ ఎమ్మెల్యేలూ తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఆ తరువాత సభకు సంబంధించిన ప్రక్రియ మరుసటి రోజు నుంచి ప్రారంభం కానుంది.

శాసన సభ శాసన మండళ్ల వ్యవహారాల సలహా మండళ్ల భేటీ ఈనెల 18న లేదా 19 న జరగనుంది. ఈ సమావేశాల్లో ప్రధానంగా చర్చకు వచ్చే విషయాలపైనే సర్వత్రా ఆసక్తి నెలకొంది. ముఖ్యంగా ప్రధాని రాక నేపథ్యంలో ప్రత్యేక హోదా కు సంబంధించి ముఖ్యమంత్రి వినతి పత్రం ఇచ్చారు. దీనిపై మరోసారి తెలుగుదేశం పార్టీ లెవనెత్తే అవకాశం ఉంది.

అదేవిధంగా విశాఖ భూముల వ్యవహారంపై మరో రచ్చ జరగనుంది. ఇక్కడ రుషి కొండ చుట్టూ జరుగుతున్న తవ్వకాలు ల్యాండ్ మాఫియాపై ఇప్పటికే పలు సార్లు టీడీపీ గగ్గోలు పెట్టింది. అదేవిధంగా రాష్ట్రంలో తమపై జరుగుతున్న అక్రమ అరెస్టులపై కూడా టీడీపీ మాట్లాడనుంది. ముఖ్యంగా మద్యం కొనుగోళ్లు అమ్మకాలపై ఇప్పటికే పలు మార్లు మాట్లాడిన టీడీపీ సభ దృష్టికి కూడా తీసుకువెళ్లనుంది. ముఖ్యంగా పన్నుల వడ్డన జీఎస్టీ పరిధి పెంపునకు రాష్ట్రం అంగీకరించిన విధానంపై కూడా వివాదం రేగే అవకాశాలున్నాయి. ఏ విధంగా చూసుకున్నా శాసన సభ వాగ్వాదాల మధ్యే నడవనుంది.

ముఖ్యంగా ఎమ్మెల్యేలు ఎప్పటి నుంచో లోకల్ ఏరియా డెలప్మెంట్ ఫండ్ అడుగుతున్నారు. ఆ నిధులు కాస్త ఇస్తే అభివృద్ధి పనులు చేసేందుకు అవకాశం ఉంటుందని భావిస్తున్నారు. విపక్ష సభ్యులు కూడా ఇవే నిధుల కోసం పట్టుబడుతున్నారు. పంచాయతీల్లో నిధులను ప్రభుత్వం ఇప్పటికే చెప్పాపెట్టకుండా వాడుకుందని ఆరోపిస్తూ ఇప్పటికే టీడీపీ రభస చేస్తోంది. అయితే వీటిని తిరిగి చెల్లిస్తామని ప్రభుత్వం చెబుతున్నా కూడా ఇప్పటిదాకా వాటి ఊసే లేదు. వానా కాలం రాక దృష్ట్యా ఇప్పటిదాకా రోడ్ల మరమ్మతులే పూర్తికాలేదు.

రెండు వేల కోట్ల రూపాయలతో రోడ్ల మరమ్మతులు చేసి ఇస్తామని చెప్పినా ఎక్కడా ఆ ఊసే లేదు. మొన్నటికి మొన్న శ్రీకాకుళంలో ముఖ్యమంత్రి పర్యటన రీత్యా రోడ్లకు ప్యాచ్ వర్క్ లు మాత్రమే చేశారు. ఇంకా వ్యవసాయ మీటర్ల రగడ ఉండనే ఉంది.

(మిగతా 2లో)

## అనకాపల్లి గాంధీ మార్కెట్లో సిసి రోడ్డు ప్రతిపాదనలు సిద్ధం చేయండి



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లిలోని గాంధీ మార్కెట్లో సి సి రోడ్డు నిర్మాణానికి వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. బుధవారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా అనకాపల్లి జోన్ లోనే గాంధీ మార్కెట్, చేపల మార్కెట్, కన్యకా పరమేశ్వరి రోడ్డు తదితర ప్రాంతాలలో పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గాంధీ మార్కెట్ రోడ్డు శిధిలావస్థలో ఉన్నందున ఆ ప్రాంతంలో సి సి రోడ్డు నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఆయా మార్కెట్ల దుకాణదారులుతోనూ, రైతులతోనూ నిషేధిత ప్లాస్టిక్ వల్ల జరిగే అనర్థాలను వారికి వివరించారు. నిషేధిత ప్లాస్టిక్ తక్షణమే విడనాడాలని వారికి సూచించారు. మార్కెట్లో వాటర్ ప్యాకెట్లు అధికంగా కనిపిస్తున్నాయని వాటిని నిరోధించాలని శానిటరీ ఇన్స్పెక్టర్ ను ఆదేశించారు. టిఫిన్ సెంటర్ లోనూ, హోటల్స్ లోనూ చెట్నీలు, కూరల కొరకు సిల్వర్ కవర్లు వాడుతున్నారని అవి వాడకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఇక్కడ మార్కెట్లకు గ్రామీణ ప్రాంతాల నుండి రైతులు, వినియోగదారులు వస్తారని వారికి ప్లాస్టిక్ పై పూర్తి అవగాహన ఉండదని, అందుకు దుకాణదారులు, మార్కెట్ కమిటీలు ప్లాస్టిక్ పై అవగాహన కల్పించాలని సూచించారు. ప్రజా ఆరోగ్యపు అధికారులు, కార్యదర్శులు నిరంతరం మార్కెట్లను సందర్శించి రైతులు, దుకాణాదారులు, వినియోగదారులు కానీ ప్లాస్టిక్ వాడకుండా తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. ప్లాస్టిక్ రహితమైన ఆకులు, కాగితపు, క్లాత్, స్టీలు వంటి వస్తువులు ఉపయోగించుకోవాలని టిఫిన్ సెంటర్లు, హోటల్ యజమానులకు సూచించారు. ఇప్పటికే ప్లాస్టిక్ గేజ్ మిషన్లు అధికారులకు అందించడం జరిగిందని, వాటి ద్వారా ప్రతి రోజు తనిఖీలు నిర్వహించి ఎవరైనా నిషేధిత ప్లాస్టిక్ ఉపయోగించినట్లయితే వారి నుండి అపరాధ రుసుం వసూలు చేయాలని, దుకాణదారులు, టిఫిన్ సెంటర్లు వాడుతున్న ప్లాస్టిక్ గేజ్ ఎప్పటికప్పుడు పరిశీలించి రికార్డు చేయాలని ఆదేశించారు.

ఈ పర్యటనలో జివిఎంసి ప్రధాన వైద్యాధికారి డాక్టర్ కెఎస్ఎల్జి శాస్త్రి, జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మి, కార్యనిర్వాహక ఇంజనీర్ మత్స్యరాజు, ఉప కార్యనిర్వహక ఇంజనీరు, అసిస్టెంట్ ఇంజనీర్, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌లో "ఉక్కు వినియోగం పెంపుదలకై తీసుకోవలసిన చర్యలు అనే అంశంపై సెమినార్



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): 'ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ వేడుకల్లో భాగంగా 2022 జూలై 4 నుంచి 10 వరకు కేంద్ర ఉక్కు మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న ఐకానిక్ వీక్‌లో భాగంగా రిల్ , విశాఖ ఉక్కు కర్మాగారం అనేక కార్యకలాపాలను చేపట్టింది.

"ఆజాదీ కా అమృత్ మహోత్సవ్" ఐకానిక్ వీక్ సెలబ్రేషన్స్‌లో భాగంగా, ఐఎన్ఎస్‌డిఎజి (ఇన్‌స్టిట్యూట్ ఫర్ స్టీల్ డెవలప్‌మెంట్ & గ్రోత్ (ఐఎన్ఎస్‌డిఎజి) ఆధ్వర్యంలో ఉక్కు వినియోగం పెంపుదలకై తీసుకోవలసిన చర్యలు" అనే అంశంపై ఒక సెమినార్ నిర్వహించబడింది.

ఆర్ఐఎన్ఎల్, విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ హెచ్ఆర్‌డీసెంటర్ లో ఈ రోజు జరిగిన ఈ కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారం చేయబడింది, దీనిలో ఆర్ఐఎన్ఎల్ యొక్క 80 మంది అధికారులు పాల్గొన్నారు. దీనితో పాటు, ఆర్ఐఎన్ఎల్ యొక్క 22 అవుట్‌స్టేషన్ మార్కెటింగ్ కార్యాలయాల నుండి 60 మంది అధికారులు కూడా పాల్గొన్నారు.

ఐఎన్ఎస్‌డిఎజి నుండి ప్రొఫెషనల్ అరిజిత్ గుహాఐఎన్ఎస్‌డిఎజి యొక్క ప్రధాన కార్యకలాపాలపై పీపీటీ ప్రజెంటేషన్ ఇచ్చారు మరియు సెమీ అర్బన్ మరియు గ్రామీణ ప్రాంతాల్లో ఉక్కు వినియోగాన్ని పెంచడంలో ఐఎన్ఎస్‌డిఎజి చేపడుతున్న చర్యలను కూడా వివరించారు. ప్రశ్నోత్తరాల సెషన్‌తో కార్యక్రమం ముగిసింది, ఇందులో పాల్గొన్నవారి ప్రశ్నలకు రిసోర్స్ పర్సన్లు సమాధానాలు ఇచ్చారు.



(మొదటి పేజీ తరువాయిలు)

## మంత్రి ముత్యాలనాయుడు ఆధ్వర్యంలో డీఆర్‌డీఏ వర్క్‌షాప్

వ్యాపార సంస్థలతో (1.AMUL Dairy and Milk Product 2. Ayekart 3. CSC) ఒప్పందాలు చేసుకొని పత్రాలను అందిపుచ్చుకున్నారు.

ఈ కార్యక్రమంలో సెర్ప్ సి.ఇ.ఓ ఎమ్.డిఇంతియాజ్ అహ్మద్, స్త్రీనిధి ఎమ్.డి నాంచారయ్య, లైవ్లీహుడ్ డైరక్టర్ విజయ కుమారి, సెర్ప్ సిబ్బంది, 26 జిల్లాల ప్రాజెక్ట్ డైరెక్టర్, డి.పి.ఎమ్ లు, విశాఖపట్నం జిల్లా డి.ఆర్.డి.ఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎస్.డి అనిత, అనకాపల్లి జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ జి.డైజి, ఇతర సంస్థల ప్రతినిధులు పాల్గొనడం జరిగినది.

## కోవిడ్, డెంగ్యూ, మలేరియా వ్యాధుల నియంత్రణపై కలెక్టర్ సమీక్ష

డెంగ్యూ , మలేరియా కేసులు పట్ల అప్రమత్తంగా ఉండాలని, తీసుకుంటున్న చర్యలపై చర్చించి, యాక్షన్ ప్లాన్ తయారు చేసి చూపాలని జిల్లా మలేరియా అధికారిణిని ఆదేశించారు. కె.జి.హెచ్ లో డెంగ్యూ ట్రీట్మెంట్ కు సదుపాయాలు, ప్లేట్లెట్స్ సపరేటర్స్ వివరాలు తెలుసుకున్నారు. మంగళవారం, శుక్రవారం డ్రైడేను తప్పని సరిగా పాటించాలని జి.వి.ఎం.సి వైద్యాధికారికి సూచించారు. జిల్లాలో డెంగ్యూ వ్యాధికి చికిత్స అందించు ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యాలతో సమావేశం నిర్వహించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి ని ఆదేశించారు. ముఖ్యమంత్రి గారు డెంగ్యూ వ్యాధిని ఆరోగ్యశ్రీ లో చేర్చినందున అందరూ యాజమాన్యాలు తప్పనిసరిగా ఉచితంగా చేయాలని ఆదేశించారు. అదేవిధంగా డెంగ్యూ వ్యాధికి నగదు రూపంలో చేసే ప్రతి బిల్ వివరాలు జిల్లా వైద్యాధికారికి తప్పక సమర్పించాలని ఆదేశించారు. గత సంవత్సరం అధికంగా కేసులు నమోదు కాబడిన ప్రాంతాలలో ప్రత్యేక దృష్టి సారించాలని జీవీఎం సీ అధికారులకు సూచించారు.

ఈ సమావేశంలో జిల్లా వైద్యాధికారిణి డా. విజయలక్ష్మి, ఆంధ్రామెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డా.జీ. బుచ్చిరాజు, కె.జి.హెచ్. సూపరింటెండెంట్ .డా.మైథిలి, విమ్స్ డైరక్టర్ డా. కె.రాంబాబు, మైక్రో బయాలజి విభాగాధిపతి కమల, జిల్లా మలేరియా అధికారిణి, డి.సి.హెచ్.ఎస్, ఇ.ఇ., ఎ.పి.ఎస్.ఎం.ఐ.డి.సి నాయుడు, పలువురు వైద్యాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## అసెంబ్లీ ప్రాంగణంలో రాష్ట్రపతి ఎన్నికకు పోలింగ్

ఇవికాకుండా దావోస్ మీటింగ్ పై పెట్టుబడుల ఆకర్షణపై ఉద్యోగావకాశాలపై కూడా చర్చ జరగనుంది. వీటితో పాటు నూతన విద్యా విధానం పేరిట పాఠశాలల విలీనంపై కూడా చర్చ నడవనుంది. ఏ విధంగా చూసుకున్నా కీలక అంశాల చర్చకు ఐదు రోజులు అయితే సరిపోదు. గడువు పెంచమని విపక్షం కోరినా కోరవచ్చు.

## ఫిట్నెస్ లేని స్కూలు బస్సుల తనిఖీ

### 3 బస్సుల సీజు నేడు




**కలెక్టరేట్, (విశాఖ సమాచారమ్):** జిల్లా వ్యాప్తంగా నేటి నుండి ప్రత్యేక తనిఖీలు నిర్వహించడం జరిగింది. డి.టి.సి రాజరత్నం నేడు జిల్లా వ్యాప్తంగా ఫిట్నెస్ లేని స్కూలు బస్సుల పై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి ఫిట్నెస్ లేకుండా తిరుగుతున్న రాబెల్ల ఎడ్యుకేషనల్ మరియు చారిటబుల్ ట్రస్ట్, శ్రీ చైతన్య, స్ప్రింగ్ ఫీల్డ్ పబ్లిక్ స్కూలు 3 స్కూలు బస్సులను పై కేసులు నమోదు చేసి సీజు చేయడం జరిగింది. ఈ తనిఖీలలో యం.వి.ఐ. లు కె వి.ప్రకాశరావు, వి వెంకటరావు, రాజారావు, రోఖిమున్నిషా, ఎ.యం.వి.ఐ. లు సత్య నారాయణ, అమృత కుమారి, తదితరులు డ్రైవ్లలో పాల్గొన్నారు. ఈ తనిఖీలు కొనసాగుతాయని తెలియజేయడమైనది.

## 64వ వార్డు లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**గాజువాక, (విశాఖ సమాచారమ్):** గాజువాక నియోజకవర్గంలో భాగంగా 64వ వార్డు గాజువాక శాసనసభ్యులు తిప్పల ఆధ్వర్యంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమం చేపట్టారు. ముఖ్య అతిధిగా గాజువాక ఎమ్మెల్యే నాగిరెడ్డి పాల్గొన్నారు. కొత్త దిబ్బపాలెం గ్రామంలో శంకుస్థాపన కార్యక్రమం జివిఎంసి వారు 18లక్షల90వేలు వ్యయంతో ఈ పనులను ప్రారంభించారు. .వెంకన్నపాలెం గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణం కొరకు 4లక్షలు రూపాయలతో శంకుస్థాపన కార్యక్రమం జరిగినది, మరియు దిబ్బపాలెం ఎలిమెంట్రీ స్కూల్ లో నాడు నేడు ద్వారా 16 లక్షల రూపాయలతో మరమ్మత్తులకి శంకుస్థాపన చేయటం జరిగింది . ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, స్థానిక నాయకులు, జీవీఎంసీ అధికారులు, జనసైనికులు మరియు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# వంటగ్యాస్ ధరలపై ఐద్వా ధర్నా




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** నగరంలో పూర్ణామార్కెట్ దుర్గాలమ్మగుడి వద్ద ఐద్వా జగదాంబ జోన్ కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర బిజెపి ప్రభుత్వం పెంచిన వంటగ్యాస్ ధరలు, రద్దు చేయకుంటే తగిన శాస్తి తప్పదని ఐద్వా నాయకులు హెచ్చరించారు.

అధిక ధరలపై ఐద్వా నాయకులు దేశవ్యాప్తంగా ఇచ్చిన పిలుపులో భాగంగా పూర్ణా మార్కెట్ దుర్గాలమ్మ గుడి దగ్గర నిరసన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాన్ని నుద్దేశించి ఐద్వా నాయకురాలు ఎం.అన్నపూర్ణ , వార్డు సెక్రటరీ జి.వరలక్ష్మి ప్రసంగిస్తూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం సంపన్నులకు, కార్పొరేట్లకు లక్షల కోట్ల రూ?లు రాయితీలు కల్పించి, సామాన్య, మధ్యతరగతి ప్రజల మీద ధరలు భారాలు వేయడం దుర్మార్గం అన్నారు. మోడీ ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుండి 450/-రూ? ఉన్నా వంటగ్యాస్ సిలెండరు 1100/-రూ?లకు పెంచి సామాన్య మధ్యతరగతి ప్రజల ఆదాయాలు లూటీ చేసిందన్నారు. పెట్రోలియం ధరలపై బిజెపి ప్రభుత్వం నియంత్రణను ఎత్తివేసి ప్రజలను బలిపశువులను చేసిందని దుయ్యబట్టారు. పెట్రోలియం ఉత్పత్తులు కొండంత పెంచి, ప్రజల నిరసనలతో గోరంత తగ్గించి. మేము ప్రజల పక్షాల ఉన్నాయని చెప్పడం మోసం చేయడమేనన్నారు. ప్రభుత్వానికి చిత్త శుద్ధి వుంటే మోడీ ప్రభుత్వం పెంచిన మొత్తం ధరలను రద్దు చేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో సి.నాగలక్ష్మి, గౌరీ, విజయ, సిహెచ్.పైడిరాజు, రామామ్మ, కనకమ్మ, చంద్రమ్మ, వై.రాజు, ఎం.సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# చింతూరు ఐటీడీఏ పాలకవర్గ సమావేశం నిర్వహించండి



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు ఐటీడీఏ పాలక వర్గ సమావేశం నిర్వహించాలని బీజేపీ యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ,జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షుడు తుర్రం అశోక్ కుమార్ డిమాండ్ చేశారు, ఆయన నూతన ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ని మర్యాద పూర్వకంగా కలసి సందర్భంగా ఆయన పీవో శుభాకాంక్షలు తెలిపారు, ఈ సందర్భంగా వినతి పత్రం ద్వారా చింతూరు ఐటిడిఏ లో పాలకవర్గ సమావేశం నిర్వహించి ఐటిడిఏ పరిధిలోని గ్రామాల్లో త్రాగునీటి సమస్య రహదారులు నిర్మాణం ఏజెన్సీ డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని విలీన మండలాల్లో ఉన్న మౌలిక సమస్యలు వైద్యం కోసం సరైన సిబ్బంది లేక సదుపాయాలు లేక గాలిలో కలిసిన ప్రాణాలు ఎన్నో ఏదైనా ప్రమాదం జరిగితే భద్రాచలం ఏరియా ఆసుపత్రికి వెళ్లడానికి ఒక గంట నుంచి గంటన్నర సమయం వెచ్చించాలి ఇటు వైపు రంపచోడవరం ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లడానికి దాదాపు రెండున్నర నుంచి మూడు గంటల సమయం వెచ్చించాల్సి వస్తుంది క్షతగాత్రులకు ప్రతి నిమిషము ఎంతో విలువైనది అటువంటి విలువైన సమయాన్ని గంటలకొద్దీ ప్రయాణ సమయం వృధా అవుతూ ప్రాణాలు పోగొట్టుకున్న ప్రాణాలు అనేకం నానా ఇబ్బందులు పడుతున్న గిరిజన ప్రాంతవాసులు ఈ సమస్యలు పరిష్కరించే విధంగా తీర్మానాల ప్రవేశపెట్టి సమస్యలు తీర్చే విధంగా చర్యలు చేపట్టాలని వారు విజ్ఞప్తి చేశారు

ఐటీడీఏకి వస్తున్న నిధులు ఏమవుతున్నాయి ఏమేమి అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి వీటన్నిటిమీద ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది అన్నారు

ఈ కార్యక్రమంలో గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు తుర్రం అశోక్ కుమార్ పాల్గొన్నారు

# పట్టణంలో ఘనంగా బాబు జగజీవన్ రామ్ వర్ధంతి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనగారిని వర్గాల ఆశాజ్యోతి బాబు జగజ్జీవన్ రామ్ 36వ వర్ధంతి కార్యక్రమాన్ని పురస్కరించుకొని అరుంధతి నగర్ లో బాబు జగజీవన్ రామ్ విగ్రహానికి మాజీ శాసన మండలి సభ్యులు అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గం అధ్యక్షులు బుద్ధ నాగ జగదీశ్వరరావు పూలమాల వేసి ఘనమైన నివాళులు అర్పించారు. జగజ్జీవన్ రామ్ స్వతంత్ర సమరయోధుడు సంఘసంస్కర్త రాజకీయవేత్త బీహార్ రాష్ట్రం నుండి వెనుకబడి వర్గాల నుంచి వచ్చారని భారత పార్లమెంటులో సమర్థవంతంగా మంత్రిపదవులను నిర్వహించడమే కాకుండా ఉప ప్రధానిగా పనిచేశారని అంటరాని వారికి సమానత్వం కోసం పని చేశారని అదే స్ఫూర్తితో వైసీపీ ప్రభుత్వంలో జరుగుతున్న హరిజన గిరిజన బడుగు బలహీన వర్గాల పై దాడులు దోపిడీలు మానభంగాలు హత్యాయత్నం శిరోముండనాలు నిరంకుశుకి వ్యతిరేకంగా అందరూ కలిసి పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నేషనల్ ఫోరం ఫర్ సోషల్ జస్టిస్ న్యూఢిల్లీ అధ్యక్షులు గురుదేవ్ జి, తెలుగుదేశం పార్టీ నాయకులు కొట్ని రామకృష్ణ, కుప్పిలి జగన్, దొడ్డి జగదీష్, మల్ల గణేష్ కాండ్రేగుల సత్యనారాయణ, సురే సతీష్, బుద్ధ శ్రీను ,చదరం శివ, పెంటకోట శివరాం, బుద్ధ శ్రీనివాసరావు ,బుద్ధ విశ్వనాథం ,బుద్ధ మహాలక్ష్మి నాయుడు, సాలపు నాయుడు ,వానపల్లి కోటేశ్వరరావు ,విల్లూరి రమణబాబు, బుద్ధ భువనేశ్వరరావ్ , పెంటకోట చంద్రావు, అరుంధతి నగర్ సంక్షేమ సేవా సంఘం అధ్యక్షులు పెట్ల అచ్చయ్య నాయుడు, కార్యదర్శి పెట్ల ఈశ్వరరావు ,పెట్ల నాగేశ్వరరావు, మూలకలపల్లి నాయుడు తదితరులు పాల్గొన్నారు. అలాగే రింగ్ రోడ్డు రైల్వే స్టేషన్ వద్ద ఉన్న బాబు జగజీవన్ రామ్ విగ్రహానికి తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి సబ్బవరపు గణేష్ జగజీవన్ రామ్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్‌ఈపీ అమలుపై వారణాసిలో 3 రోజుల సమీక్ష

**విజయవాడ, (పీఐబీ):** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గురువారం వారణాసిలో మూడు రోజుల అఖిల భారతీయ శిక్షా సమాగమం ప్రారంభించనున్నారు. యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ మరియు బనారస్ హిందూ యూనివర్శిటీతో కలిసి విద్యా మంత్రిత్వ శాఖ నిర్వహించే ఈ మూడు రోజుల సెమినార్‌లలో ప్రభుత్వ మరియు ప్రైవేట్ విశ్వవిద్యాలయాల నుండి 300 మంది వైస్ ఛాన్సలర్లు మరియు డైరెక్టర్లు, విద్యావేత్తలు, విధాన రూపకర్తలు మరియు పరిశ్రమల ప్రతినిధులు పాల్గొంటారు. గత రెండేళ్లలో అనేక కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేసిన తర్వాత జాతీయ విద్యా విధానం 2020 అమలును దేశవ్యాప్తంగా మరింత ముందుకు తీసుకెళ్లనున్నారు. ఉత్తరప్రదేశ్ గవర్నర్ శ్రీమతి ఆనందీబెన్ పటేల్, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, కేంద్ర విద్యాశాఖ మంత్రి శ్రీ ధర్మేంద్ర ప్రధాన్ కూడా సమావేశానికి హాజరుకానున్నారు.

జాతీయ విద్యా విధానం 2020ని అమలు చేయడంలో వ్యూహాలు, విజయగాథలు మరియు ఉత్తమ అభ్యాసాలపై చర్చించడానికి అలాగే ఆలోచనలను పంచుకోవడానికి ప్రముఖ భారతీయ ఉన్నత విద్యా సంస్థలకు (హెచ్‌ఈఐలు) ఈ సమ్మిట్ వేదికను అందిస్తుంది. అకడమిక్ బ్యాంక్ ఆఫ్ క్రెడిట్, మల్టిపుల్ ఎంట్రీ ఎగ్జిట్, బహుళ క్రమశిక్షణ మరియు ఉన్నత విద్యలో ఫ్లెక్సిబిలిటీ వంటి అనేక విధాన కార్యక్రమాలలో ఆన్‌లైన్ మరియు ఓపెన్ డిస్టెన్స్ లెర్నింగ్‌ను పెంచడానికి ఉద్దేశించిన నిబంధనలు, జాతీయ కరికులం ఫ్రేమ్‌వర్క్‌ను మరింతగా ప్రపంచ ప్రమాణాలతో సమకాలీకరించడానికి, బహుళ భాషలను ప్రోత్సహించడానికి మరియు భారతీయ నాలెడ్జ్ సిస్టమ్స్ మరియు విద్యా పాఠ్యాంశాల్లో ఒక భాగంగా చేయడం, నైపుణ్య విద్యను ప్రధాన స్రవంతి చేయడం, జీవితకాల అభ్యాసాన్ని ప్రోత్సహించడం వంటి అంశాలను యూజీఎసీ,ఏఐసీటీఈతో పాటు మంత్రిత్వ శాఖ తీసుకువచ్చింది. అనేక విశ్వవిద్యాలయాలు ఇప్పటికే సంస్కరణలను ప్రారంభించాయి. అలాగే ఈ మార్పులను స్వీకరించడానికి మరియు అమలు చేయడానికి ఇంకా చాలా మంది ఆసక్తితో ఉన్నారు. దేశంలోని ఉన్నత విద్యా పర్యావరణ వ్యవస్థ కేంద్రం, రాష్ట్రాలు మరియు ప్రైవేట్ సంస్థలలో విస్తరించి ఉన్నందున పాలసీ అమలునమరింత ముందుకు తీసుకెళ్లడానికి విస్తృతమైన సంప్రదింపులు అవసరం. ప్రాంతీయ, జాతీయ స్థాయిలో ఈ సంప్రదింపుల ప్రక్రియ కొనసాగుతోంది. గత నెలలో హిమాచల్ ప్రదేశ్‌లోని ధర్మశాలలో జరిగిన ముఖ్య కార్యదర్శుల సెమినార్‌లో గౌరవనీయులైన ప్రధాన మంత్రి ప్రసంగించారు, ఈ అంశంపై రాష్ట్రాలు తమ ఆలోచనలను పంచుకున్నాయి. ఈ విషయంలో సంప్రదింపుల పరంపరలో వారణాసి శిక్షా సమాగం తర్వాతి స్థానంలో ఉంది.

జులై 7 నుండి 9వ తేదీ వరకు మూడు రోజుల పాటు జరిగే అనేక సెషన్‌లలో మల్టీడిసిప్లినరీ మరియు హోలిస్టిక్ ఎడ్యుకేషన్, స్కిల్ డెవలప్‌మెంట్ అండ్ ఎంప్లాయబిలిటీ, ఇండియన్ నాలెడ్జ్ సిస్టమ్స్, ఇంటర్నేషనల్ ఆఫ్ ఎడ్యుకేషన్, డిజిటల్ ఎంపవర్‌మెంట్ మరియు ఆన్‌లైన్ ఎడ్యుకేషన్, రీసెర్చ్, ఇన్నోవేషన్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్, క్వాలిటీ, ర్యాంకింగ్ మరియు అక్రిడిటేషన్, ఈక్విటబుల్ అండ్ ఇన్‌క్లూజివ్ ఎడ్యుకేషన్, నాణ్యమైన విద్య కోసం ఉపాధ్యాయుల సామర్థ్యాన్ని పెంపొందించడం వంటి అంశాలపై చర్చలు జరుగుతాయి.

భవిష్యత్తు కార్యక్రమాలకు రోడ్‌మ్యాప్ మరియు అమలు వ్యూహాలను అందించడం, జ్ఞాన మార్పిడిని పెంపొందించడం, ఇంటర్ డిసిప్లినరీ చర్చల ద్వారా నెట్‌వర్క్‌లను నిర్మించడం మరియు విద్యా సంస్థలు ఎదుర్కొంటున్న సవాళ్లను చర్చించడం మరియు పరిష్కారాలను వివరించడం వంటి అంశాలకు ఈ సదస్సు ఆలోచనాత్మక చర్చలకు వేదికను అందిస్తుంది.

అఖిల భారతీయ శిక్షా సమాగం ముఖ్యాంశం ఉన్నత విద్యపై వారణాసి డిక్లరేషన్‌ను స్వీకరించడం, ఇది భారతదేశ విస్తృత దృష్టిని మరియు ఉన్నత విద్యా వ్యవస్థ యొక్క లక్ష్యాలను సాధించడంలో సహాయపడే నూతన నిబద్ధతను ప్రదర్శిస్తుంది.

**పంచాంగం**

గురువారం 7-7-2022
శుభకృత్ నామ సంవత్సరము
గ్రీష్మ రుతువు దక్షిణాయనం
ఆషాఢ మాసం

తిథి : శు. అష్టమి సా. 07.23
నక్షత్రం : హస్త ఉ. 12.15
వర్జ్యం : రా. 08.12 ల 09.47



సమస్యలతో సతమతమవడం కంటే సాధకుల సహాయం కోరుట మేలు.

బ్రహ్మశ్రీ హనుమద్దాస్ స్వామీజీ గారు ప్రస్తుతం చెన్నై నగరంలో ఉన్నారు.

సెల్ : 9440537607



పట్టణంలో విజయరామరాజుపేట పశు వైద్యశాలలో బుధవారం జరిగిన జునోసిస్ డే కార్యక్రమంలో పాల్గొన్న అనకాపల్లి జిల్లాజాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి., 82 వార్డు కార్పొరేటర్ మందపాటి సునీత, పశు వైద్యాధికారులు తదితరులు. **అనకాపల్లి, (విశాఖ సమాచారమ్)**

## పెంపుడు జంతువులను పరిశుభ్రంగా ఉంచండి



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** జూనోటిక్ వ్యాధులు నీరు, ఆహారం మరియు పర్యావరణం ద్వారా మాత్రమే కాకుండా, పెంపుడు జంతువుల ద్వారా కూడా వ్యాపించే అవకాశమున్నందున పెంపుడు జంతువుల విషయంలో సరైన పరిశుభ్రత పాటించటంతో పాటు అనారోగ్యాన్ని నివారించడానికి వాటికి క్రమం తప్పకుండా టీకాలు వేయించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సూచించారు. బుధవార%శి% ప్రపంచ జూనోసిస్ దినోత్సవం పురష్కరించుకొని స్థానిక చుంద్రుపుట్టు పశు సంవర్ధక ఆసుపత్రిలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జూలై 6వ తేదీని ప్రపంచ జూనోసెస్ దినోత్సవంగా పాటిస్తారని, ఈ ఏడాది "లెట్స్ బ్రేక్ ది చైన్ ఆఫ్ జూనోటిక్ ట్రాన్స్‌మిషన్" (జూనోటిక్ వ్యాధుల ప్రసార గొలుసును విచ్ఛిన్నం చేయాలి) అనే సందేశం అందించటం జరుగుతుందని వివరించారు. జంతువుల నుండి మానవులకు సంక్రమించే కొన్ని వ్యాధులు ఉన్నాయని, వాటిని నివారించటం మన చేతుల్లోనే ఉందనే సందేశం ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ నివేదికల ప్రకారం 70% అంటు వ్యాధులు జంతువుల నుండి ఉద్భవిస్తాయని అందుకు జంతువులకు టీకాలు వేయించాలని కోరారు. ముఖ్య%శి%గా పెంపుడు కుక్కలకు తప్పనిసరిగా యాంటీ ర్యాబిస్ వేక్సిన్ వేయించటం మంచిదిని పేర్కొన్నారు. ఈ సందర్భంగా యాంటీ ర్యాబిస్ వేక్సిన్ ను కలెక్టర్ ప్రారంభించారు. ఈ రోజు 181 కుక్కలకు వేక్సిన్ ను వేయటం జరిగింది.

ఈ కార్యక్రమంలో పశు సంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు డా. జి. వెంకట స్వామి, సహాయ సంచాలకులు డా. రాజా రవి కుమార్, పాడేరు, ముంచింగిపుట్టు పశు సంవర్ధక వైద్యాధికారులు డా. సతీష్, డా. భాస్కర్, లైవ్ స్టాక్ సహాయకులు రమణ తదితరులు పాల్గొన్నారు.

## ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా ముక్తార్ అబ్బాస్ నఖ్వీ ?

భారత ఉపరాష్ట్రపతి పదవి కోసం ఎన్నికల ప్రక్రియ మొదలు అవుతున్న నేపథ్యంలో అధికార బీజేపీ బుధవారం ఓ కీలక నిర్ణయం తీసుకుంది. కేంద్ర కేబినెట్‌లో మంత్రిగా కొనసాగుతున్న బీజేపీ సీనియర్ నేత ముక్తార్ అబ్బాస్ నఖ్వీ చేత కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేయించింది. పార్టీ ఆదేశాల మేరకు బుధవారం సాయంత్రం నఖ్వీ తన మంత్రి పదవికి రాజీనామా చేశారు. ఉత్తరప్రదేశ్ నుంచి రాజ్యసభ సభ్యుడిగా కొనసాగుతున్న నఖ్వీ... కేంద్ర కేబినెట్‌లో మైనారిటీ వ్యవహారాల శాఖ మంత్రిగా ఉన్నారు. పార్టీలో మైనారిటీ వర్గానికి చెందిన నేతగా నఖ్వీకి మంచి ప్రాధాన్యమే దక్కింది. ఈ క్రమంలో ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ఆయనను బరిలోకి దించేందుకు బీజేపీ వ్యూహం రచించిందన్న వాదనలు వినిపిస్తున్నాయి. బుధవారం జరిగిన కేబినెట్ భేటీలో పాల్గొన్న నఖ్వీ సేవల గురించి ప్రధాని నరేంద్ర మోదీ కీర్తించారు. కేబినెట్ భేటీ ముగిసిన అనంతరం నఖ్వీ తన మంత్రి పదవికి రాజీనామా చేశారు. అయితే రాజ్యసభ సభ్యుడిగా బుధవారంతో పదవీకాలం ముగిసిన నేపథ్యంలోనే నఖ్వీ మంత్రి పదవికి రాజీనామా చేశారన్న వాదనలూ వినిపిస్తున్నాయి.

# విశాఖ సమాచారమ్

గురువారం 7-7-2022


## పాఠశాలకు వెళ్ళే పిల్లల తల్లిదండ్రులకు విజ్ఞప్తి

1. రాత్రి 8 గంటలకు టీవీ స్విచ్ ఆఫ్ చేయండి, 8 తర్వాత టీవీలో మీ బిడ్డ కంటే ముఖ్యమైనది ఏదీ లేదు.

2. 30-45 నిముషాలు మీ బిడ్డ హోం వర్క్ తనిఖీ చేసి అతనికి సహాయం చేయండి

3. రోజు అతని చదువుని పరిశీలించి వెనకబడిన సబ్జెక్టులో సహాయం చేయండి.

4. 5 వ/10 వ తరగతి లోపు చదివే ప్రాథమిక విద్య వారి జీవితానికి మూలస్తంభం అని గుర్తించండి.

5. ఉదయం ఉదయం 5:30 గంటలకు మేల్కొవడం వారికి అలవాటు చేయండి. ధ్యానం చేయడం నేర్పండి.

6. మీరు ఏ పార్టీలు లేదా పెళ్లిళ్లకు హాజరు అయితే మీ పిల్లలతో నిద్రిస్తే మీ బిడ్డకు మరుసటి రోజు విశ్రాంతి ఇవ్వండి. లేదా మీరు వాటిని తరువాతి రోజు పాఠశాలకు వెళ్లాలని కోరుకుంటే కనీసం ఇంటికి 10:00 గంటలకు ఇంటికి రండి.

7. చెట్లను నాటడానికి మరియు వాటిని పెంచే అలవాటును పిల్లలకు నేర్పండి.

8. మీ పిల్లల పంచతంత్ర, అక్బర్ బీర్బల్, తెనాలి రాము వంటి కథలు పడుకునే సమయంలో చెప్పండి.

9. ప్రతి సంవత్సరం వేసవి సెలవులు మీ బడ్జెట్ ప్రకారం ఒక పర్యటనకు ప్లాన్ చేయండి. (ఇది వేర్వేరు వ్యక్తులకు మరియు ప్రాంతాలకు అలవాటుపడే యోగ్యతను వారిలో మెరుగుపరుస్తుంది)

10. మీ బిడ్డలో ప్రతిభను కనుగొని, దానిని మరింతగా మెరుగపర్చడానికి అతనికి సహాయపడండి (ఏదైనా విషయం, సంగీతము, క్రీడలు, నటన, డ్రాయింగ్, నృత్యం మొదలైన వాటికి ఆసక్తి ఉండవచ్చు) ఇది వారి జీవితాన్ని అందంగా చేస్తుంది

11. ప్లాస్టిక్ వాడకూడదని నేర్పండి (కనీసం ప్లాస్టిక్ లో వేడి పదార్థాలు వడకూడదని)

12. ప్రతి ఆదివారం వారికి ఆసక్తితో ఉన్న వంట తయారు చేసేందుకు ప్రయత్నించండి. మరియు తయారుచేయడంలో సహాయం చేయమని వారిని అడగండి (వారు ఆనందిస్తారు)

13. ప్రతి శిశువు జనమతః ఒక శాస్త్రవేత్త. వారు మనం జవాబు ఇవ్వలేని అనేక ప్రశ్నలను అడుగుతారు. కాని మా అజ్ఞానం తో వారిపై మన కోపాన్ని చూపించకూడదు (సమాధానాలను కనుగొని, వారికి తెలియజేయండి)

14. వారిని క్రమశిక్షణ మరియు మంచి జీవన విధానాన్ని బోధించండి (తప్పుచేస్తే శిక్షించండి).

15. పాఠశాల విద్య లేదా పాఠశాలలో పాస్ పెర్సెంటేజ్ ఆధారంగా లేదా మీ సహోద్యోగులు, మీ పొరుగువారు లేదా స్నేహితులు చెప్పారని లేదా ప్రయివేటు స్కూళ్ల ప్రచారం చూసి అత్యుత్తమ పాఠశాలగా నిర్ణయించకండి. మీ బడ్జెట్కు సరిపోయేదే మీ పిల్లలకు సరైన పాఠశాల అని గుర్తించండి. ఏ రోజుల్లో గురుకులాలు, ప్రభుత్వ పాఠశాలలు చాలా బాగా పనిచేస్తున్నాయి. భవిష్యత్తులో మీ పిల్లల విద్య కోసం మీరు మరింత ఖర్చు చేయాలి, ఈరోజు మీరు కొంత డబ్బును ఆదా చేసుకోవాలి, నేడు మీ కుటుంబ సభ్యులకు మద్దతు ఇవ్వడం, మీ ప్రస్తుత బాధ్యతలు. కాబట్టి తదనుగుణంగా ప్లాన్ చేయండి.

16. తమను తాము చదవడం మరియు నేర్చుకోవడం అలవాటు చేయండి.

17. ముఖ్యంగా మొబైల్ ఫోన్లను వారికి ఇవ్వకండి. (ఎందుకో ప్రతి ఒక్కరికి తెలుసు)

18. మీ పనుల్లో మీకు సహాయపడమని మీ బిడ్డను అడగండి. (వంట చేయడం, ఇంటిని/బైక్/కార్ కడగడం, బట్టలు ఉతకడం లాంటివి)

స్వభావం మంచిగా ఉంటే...పిల్లల జీవితాలు మంచి గా ఉంటాయి.

# బిజెపి కుట్రలను వ్యతిరేకించండి

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** స్టీల్ ప్లాంట్ బలహీనపరిచే విధంగా పూర్తిస్థాయి ఉత్పత్తులను చేయకుండా బిజెపి చేస్తున్న కుయుక్తులను, కుట్రలను వ్యతిరేకించండి అని సిపిఎం కార్పొరేటర్ డాక్టర్ బి గంగారావు పిలుపునిచ్చారు. నేడు సిపిఎం స్టీల్ డివిజన్ ఆధ్వర్యంలో స్టీల్ ప్లాంట్ ప్రధాన పరిపాలన భవనం ఎదుట ధర్నా నిర్వహించారు. దీనిలో పెద్ద ఎత్తున ప్రభుత్వ యాజమాన్యాల విధానాలకు వ్యతిరేకంగా నినదించారు.

ఈ ధర్నాను ఉద్దేశించి సిపిఎం కార్పొరేటర్ డాక్టర్ బి గంగారావు మాట్లాడుతూ నేడు ప్రపంచవ్యాప్తంగా స్టీల్ ఉత్పత్తులకు మంచి గిరాకీ ఉన్నప్పటికీ ఉత్పత్తులపై ఆంక్షలతో దీనిని నిర్వీర్యం చేస్తున్నారని ఆయన అన్నారు. దీనికి ఉత్పత్తి సామర్థ్యం ఉన్నప్పటికీ ఉద్దేశపూర్వకంగానే ఉత్పత్తిని తగ్గిస్తున్నారని ఆయన స్పష్టం చేశారు. కేంద్ర నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ గడచిన 510 రోజులుగా చేస్తున్న ఉద్యమంపై ప్రజా మద్దతును తగ్గించాలన్న కుట్రలో భాగంగానే నేడు కోకో ఓవెన్ బ్యాటరీ 1,2 ప్రైవేటీకరణకు శ్రీకారం చుట్టారని ఆయన వివరించారు. తక్షణం ప్లాంటును బలహీనపరిచే చర్యలను ఆపాలి అలాగే పూర్తి సామర్థ్యంతో నడపాలి లేని పక్షంలో తీవ్ర పరిణామాలు ఎదుర్కోక తప్పదని ఆయన హెచ్చరించారు.

సిపిఎం స్టీల్ డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్ రామారావు మాట్లాడుతూ ప్రభుత్వ చర్యలను సమర్థిస్తున్న స్టీల్ యాజమాన్యం తన వైఖరిని మార్చుకోకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోక తప్పదని ఆయన హెచ్చరించారు. ప్లాంట్ లో విభాగాల వారీగా ప్రైవేటీకరణకు శ్రీకారం చుడుతున్నారని అందులో భాగమే కోకో ఓవెన్ బ్యాటరీ 1&2 మరమ్మత్తులకై టెండర్లు పిలిచారని ఆయన వివరించారు. అలాగే బ్లాస్ట్ ఫర్నిస్ 3,2 ఉత్పత్తులు నిలుపుదల చేసి ఎస్ఎమ్ఎస్ హిట్ల సంఖ్య తగ్గించడం ద్వారా మిల్స్ ఉత్పత్తులపై ప్రభావం పడి తద్వారా




నష్టాలు వచ్చాయని చూపి ప్రైవేటు వారికి కారు చౌకగా కట్టబెట్టాలనే కుట్ర దీనిలో దాగుందని ఆయన వివరించారు. కనుక దీనికి వ్యతిరేకంగా కార్మిక వర్గం మరింత అప్రమత్తంతో ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం స్టీల్ డివిజన్ కార్యదర్శి పి శ్రీనివాసరాజు, సిపిఎం స్టీల్ డివిజన్ కార్యదర్శివర్గ సభ్యులు వై టి దాస్, యు రామస్వామి, కె యమ్ శ్రీనివాస్, బి అప్పారావు, టివి కె రాజు, నమ్మి రమణ, జి శ్రీనివాస్, వివి రమణ తదితరులతో పాటు వివిధ విభాగాల అధ్యక్ష కార్యదర్శులు మరియు అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

# తాటితూరులో ఉత్తమ విద్యార్థులకు అభినందన

**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** తాటితూరు ఉన్నత పాఠశాలలో 2022 వ సంవత్సరం 10వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ మార్కుల సాధించిన ఇంగ్లీష్ మీడియం, తెలుగు మీడియం విద్యార్థులకు మొదట మూడు స్థానాలు సాధించిన ప్రథమ, ద్వితీయ, తృతీయ రెండు మీడియంలో సాధించిన విద్యార్థులకు తాటితూరు సర్పంచి సిరిగిడి సంతోషి ఈశ్వరరావు చేతుల మీదగా అభినందన సభ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ అభినందన సభ కార్యక్రమంలో విద్యార్థుల యొక్క ప్రగతిని తెలుసుకొని ఉత్తమ మార్కులు సాధించిన మొదటి మూడు స్థానాలు అనగా ప్రథమ స్థానం సాధించినటువంటి బత్తుల తేజస్విని, గురువిల్లి ధోని అలేఖ్య, తిప్పల తోగాలమ్మ, ను క్యాష్ అవార్డ్ అనగా మొదటి బహుమతి 3000 రెండో బహుమతి 2000 మూడవ బహుమతి 1000 చొప్పున నగదు మరియు పుష్పగుచ్ఛం దుసాల్వాతో సత్కరించడం జరిగింది. అదేవిధంగా తెలుగు మీడియం లో ప్రథమ స్థానం పొందిన కోన ఝాన్సీ, ద్వితీయ స్థానం ఇంటి అప్పలరాజు, తృతీయ స్థానం సిహెచ్ దుర్గాప్రసాద్ ను కూడా వరుసగా 3000, 2000, 1000 క్యాష్ అవార్డ్స్, పుష్పగుచ్ఛం మరియు దుస్సాలువతో సత్కరించడం జరిగింది. ఈ



కార్యక్రమం ను ఉద్దేశించి తాటితూరు సర్పంచి శిరిగిడి సంతోషి మాట్లాడుతూ ఈ సంవత్సరం నుంచి ప్రతి సంవత్సరం కూడా పాఠశాలలో మొదటి మూడు స్థానాలు సాధించినటువంటి విద్యార్థులకు క్యాష్ అవార్డుతో సత్కరిస్తామని తెలిపారు. అదేవిధంగా పాఠశాలను భీమిలి మండలంలో ప్రథమ స్థానంలో నిలబెట్టాలని విద్యార్థులను ఉపాధ్యాయులను కోరారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు ద్వార్క శ్రీనివాసరావు మాట్లాడుతూ పంచాయతీ తరపున సర్పంచ్ ఈ విధంగా పిల్లల అభినందించడం చాలా ఆనందంగా ఉందని అదేవిధంగా భవిష్యత్తులో పిల్లలందరూ కూడా బాగా చదివి సర్పంచి చేతుల మీదుగా అవార్డులు అందుకోవాలని కోరారు. పాఠశాలలో ఉత్తమ మార్కులు సాధించటానికి కారకులైన ఉపాధ్యాయులను సర్పంచ్ సిరిగిడి సంతోషి, వైసిపి గ్రామ నాయకులు శిరిగిడి ఈశ్వరరావు ఉపాధ్యాయులను కూడా ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ సరగడ రవి మాట్లాడుతూ జగనన్న విద్యా కానుక కిట్టులను పిల్లలకి అందజేయడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. సిరుగుడి ఈశ్వరరావు మాట్లాడుతూ పిల్లలందరూ కూడా బాగా చదివి వృధిలోకి వచ్చి గ్రామానికి మంచి పేరు తేవాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు ఉండబట్ల చిన్నారావు, గ్రామ ఉప సర్పంచ్ వై శ్రీనివాసరావు పదో వార్డు మెంబర్ కనకారావు కమిటీ వైస్ చైర్మన్ మల్లి వరలక్ష్మి, ఎక్స్ ఎంపీటీసీ అప్పలరాజు, దుంప దుర్గాప్రసాద్, పంచాయతీ సెక్రెటరీ శంకరజగన్నాథం అదే విధంగా ఉపాధ్యాయులు అప్పల నాయుడు, టి.ఎస్.వి. ప్రసాదరావు, సత్యనారాయణ, కిషోర్, డి. శ్రీనివాసరావు, ప్రభావతి, విజయ్ కుమారి, సునీత, కామేశ్వరి, మురళీధర్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ ఆణిముత్యం : మొకర నారాయణరావు

**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** రాజకీయాలకే వన్నెతెచ్చిన మహోన్నత వ్యక్తి మొకర నారాయణరావు అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, టెక్కలి నియోజకవర్గం పరిశీలకులు గంటా నూకరాజు అన్నారు.

తెలుగుదేశం పార్టీ కురువృద్దులు స్వర్గీయ మొకర నారాయణరావు 10వ వర్ధంతి సందర్భంగా భీమిలి జోన్ 3వ వార్డు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళు లర్పించారు. రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు, 3వ వార్డు కార్పొరేటర్ గంటా అప్పలకొండ, ప్రధాన కార్యదర్శి గొలగాని నరేంద్రకుమార్ లు సంయుక్తంగా భీమిలి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఉన్న స్వర్గీయ మొకర నారాయణరావు నిలువెత్తు విగ్రహానికి పూలమాలలు వేసినివాళులర్పించారు. అనంతరం గంటా నూకరాజు మాట్లాడుతూ రాజకీయ చాణక్యుడు మొకర నారాయణరావు అని అన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం అనంతరం భీమిలి నుండి పార్టీ క్రియాశీల సభ్యత్వం



తీసుకున్న మొట్టమొదటి వ్యక్తి మొకర నారాయణరావు అని అన్నారు. అప్పటినుండి భీమిలిలో పార్టీ అభివృద్ధికి విశేష కృషి చేశారని అన్నారు. భీమిలి మున్సిపల్ వైస్ చైర్మన్ గా, వుడా డైరెక్టర్ గా, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఈ విధంగా పార్టీ పరంగా ఎన్నో పదవులు అదిరోహించిన రాజకీయ మకుటంలేని మహారాజు మొకర అని అన్నారు. ఎంతోమంది యువతకు రాజకీయాలమీద అవగాహన కల్పించి చైతన్యం కల్పించారని అన్నారు. మరణించేటంత వరకు ఒకే పార్టీలో ఉంటూ రాజకీయాలకు వన్నెతెచ్చారని. నేడు భీమిలిలో తెలుగుదేశం పార్టీకి ఇంత ఆదరణ, కార్యకర్తల బలం ఉందంటే నాడు స్వర్గీయ మొకర నారాయణరావు వేసిన బీజమని గంటా నూకరాజు అన్నారు. ఇలాంటి రాజకీయ చాణక్యుడు భీమిలిలో పుట్టడం మన అదృష్టమని అన్నారు.

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు గాడు సన్యాసినాయుడు, కాసరపు నాగరాజు, పెంటపల్లి యోగేశ్వరరావు, మారోజు సంజీవకుమార్, కనకల అప్పలనాయుడు, కె. ఎస్. ఆర్. కృష్ణారావు, సంకురుబుక్త జోగారావు, అప్పికొండ నూకరాజు, కొక్కిరి అప్పన్న, గండిబోయిన పోలిరాజు, కంచెర్ల కామేష్, వియ్యపు పోతురాజు, నెక్కెళ్ళ వెంకటరావు, సురేందర్, వాడమొదలు రాంబాబు, మహేష్, పిల్లా తాతారావు, లక్ష్మణరావు, వాసుపల్లి వంశీ, దొలపల్లి హరీష్, దేవుళ్ళు, కందుల సుందర్ రావు, దాసరి రామారావు తదితరులు పాల్గొన్నారు.

# నాడు నేడు కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే నాగిరెడ్డి



**గాజువాక, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ 74 వ వార్డు పరిధిలో నాడు నేడు కార్యక్రమంలో భాగంగా సుమారు 32 లక్షల రూపాయలతో ఎంపీపీ పాఠశాల పునర్నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి పాల్గొని ఆ వార్డు కార్పొరేటర్ తిప్పల వంశీరెడ్డితో కలిసి కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నాడు నేడు కార్యక్రమం ద్వారా కార్పొరేట్ స్కూల్ కు దీటుగా గవర్నమెంట్ పాఠశాలల రూపురేకలు మార్చి ఉన్నతమైన విద్యను అందించడంతోపాటు విద్యా దీవెన పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతి పేద విద్యార్థినికి షూ, సాక్షులు, బ్యాగ్, పుస్తకాలు, యూనిఫారం వంటివి అందించడమే కాకుండా గోరుముద్ద ద్వారా రుచికర మైన, నాణ్యమైన ఆహారం అందించడం జరుగుతోందన్నారు. వంశీరెడ్డి మాట్లాడుతూ నాడు నేడు 11 ద్వారా ఒక్క తను వార్డులోనే ఉన్న నాలుగు స్కూళ్లకు సుమారు కోటి రూపాయలు మంజూరు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ వియ్యపువానిపాలెం ఉన్న ఎంపీపీ స్కూలుకు సుమారు 32 లక్షల రూపాయలు మంజూరు చేసి స్కూల్ యొక్క రూపురేఖలు మార్చడం జరుగుతుందని చెప్పేరు. రాష్ట్రంలో ప్రతి పేద విద్యార్థి చదువుకోవాలన్నదే మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి యొక్క ప్రధాన లక్షమన్నారు. తన వార్డ్ అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తున్న ఎమ్మెల్యే నాగిరెడ్డికి వార్డు ప్రజలందరి తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బి కే యం లక్ష్మి, సహోపాధ్యాయులు జి రమేష్, సహోపాధ్యాయుని, టిపిబి లత, ఇతర సిబ్బంది కే లక్ష్మి, కె రవణమ్మ, సిహెచ్ లక్ష్మి, ఏఎన్ఎం రమాదేవి, అంగన్వాడి మెంబర్ రోజా రమణి, కో ఆప్షన్ నెంబర్లు వివి కిషోర్, వి కొండబాబు, 74 వ వార్డు పార్టీ ముఖ్యనాయకులు, గ్రామ పెద్దలు, యువత, స్థానిక మహిళలు, గుడి కమిటీ సభ్యులు, సచివాలయ సిబ్బంది, వాలంటరీ సిబ్బంది, జీవీఎంసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బాబూ జగ్జీవన్ రామ్ ఆశయాలు టీడీపీతోనే సాధ్యం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** నవరత్నాల్లో భాగంగా పేదలందరికీ ఇల్లు కార్యక్రమంలో 94వ పురుషోత్తపురం సచివాలయంలో సుమారు 150 మంది కి శాశ్వత ఇళ్ల పట్టాలను లబ్ధిదారులకు 94 వ వార్డు అధ్యక్షులు ఆది మురళి గారు, సింహాచలం ట్రస్ట్ ప్రత్యేక ఆహ్వానితులు చందు యాదవ్, యలమంచిలి శ్రీను, ఆబోతు వెంకటరమణ, ఆబోతు శ్రీను చేతులమీదుగా అందజేయడం జరిగింది... లబ్ధిదారులు అందరు కూడా జై జగన్ నినాదాలతో వారి యొక్క ఆనందాన్ని వ్యక్తం చేశారు.. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు జన్మభూమి కమిటీల ద్వారా తెలుగుదేశం కార్యకర్తలకు మాత్రమే వచ్చేవని ఇప్పుడు అర్హత ఉన్న ప్రతి పేదవాడు కూడా ఈ ప్రభుత్వంలో లబ్ధి జరుగుతోందని మాకు ఇలాంటి ప్రభుత్వమే మళ్ళీ మళ్ళీ కావాలనే ప్రజలందరూ కూడా హర్షం వ్యక్తం చేశారు.

# ప్రజాసమస్యలను పరిష్కరించాలని పోస్టర్ ఆవిష్కరణ

**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** ప్రజల కోసం సి.పి.ఎం - ఇంటింటికీ సి.పి.ఎం సందర్భంగా సి.పి.ఎం అరిలోవ జోన్ కమిటీ ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి ప్రజాసమస్యలపై సర్వే నిర్వహించడం అయినది. ఆ సర్వే లో వచ్చిన సమస్యలను పరిష్కరించాలని ఈ నెల 11 వ తేదీన జిల్లా కలెక్టర్ ఆఫీస్ వద్ద మహాధర్నా నిర్వహిస్తున్న సందర్భంగా వివిధ సమస్యలతో బాధపడుతూన్న ప్రజలు పాల్గొనాలని పోస్టర్ ఆవిష్కరణ చేసారు .

4 సంవత్సరాల క్రితం టిడ్కో ఇళ్లకు డి. డి లు కట్టిన వారందరికి వెంటనే ఇల్లు మంజూరు చేయాలి. ఇల్లు లేని నిరుపేదలు ఇళ్ళ స్థలాలు అప్లై చేయగా కొంత మందికి పట్టాలు ఇంకొంత మందికి హామీ పత్రాలు ఇచ్చారు. అర్జీదరులందరికి ఇల్లు మంజూరు చేయాలి. అమ్మఒడి ,చేయూత మొదలగు ప్రభుత్వ పథకాలు అనవసర ఎంక్వరిలు పెట్టకుండా నిజమైన లబ్ధిదారులకు పథకాలు అమలు చేయాలి. ఇల్లు ఉండి పట్టాలు లేనివారికి ఇండ్ల పట్టాలు మంజూరు చేయాలి.

ఈ కార్యక్రమం లో సి.పి. ఎం విశాఖ జిల్లా కార్యవర్గ సభ్యులు అర్. కె.వి.ఎస్. కుమార్ , ఆరిలోవ జోన్ కార్యదర్శి వి.ఎస్ కుమార్




మరియు అరిలోవ జోన్ కార్యవర్గ సభ్యులు , కె.సత్యనారాయణ , వి.కృష్ణమూర్తి ఎస్ రంగమ్మ , పి.శంకర రావు , బి.సుర్యమణి పాల్గొన్నారు.

# ఎంత నీళ్ళు తాగినా మరుసటి నిమిషంలో దాహం వేస్తుందా? అప్పుడు మీకు ఈ వ్యాధి రావచ్చు..!



ఆరోగ్యవంతమైన జీవితానికి రోజూ తగినంత నీరు తాగడం చాలా అవసరం. మన శరీరానికి సరిపడా నీరు అందనప్పుడు అది అనేక సమస్యలను కలిగిస్తుంది. నీరు ఎక్కువగా తాగినప్పుడు కూడా ఇదే సమస్య వస్తుంది. కాబట్టి ఎక్కువ నీరు త్రాగడానికి జాగ్రత్త వహించండి.

కొందరికి ఎప్పుడూ చాలా దాహం వేస్తుంది. నీళ్లు తాగినా మరుసటి నిమిషంలో దాహం వేస్తుంది. మన అజాగ్రత్త రోజువారీ అలవాట్లు మరియు వ్యాధుల కారణంగా ఇది జరుగుతుంది.

నీరు ఎప్పుడు త్రాగాలి? నిర్ణీత వ్యవధిలో నీరు తాగడం మంచిది. అలాగే, కఠోరమైన వ్యాయామం చేసిన తర్వాత, కారంతో కూడిన ఆహారాలు తినడం, అలసిపోయినప్పుడు, ఉదయం నిద్ర లేవగానే నీళ్లు తాగడం సహజం. కానీ మీరు ఎల్లప్పుడూ దాహంతో ఉంటే మీ శరీరంలో ఏదో ఒక సమస్య ఉండవచ్చు.

కొన్ని సాధారణ కారణాలు ప్రతిరోజూ ఉప్పు, లవణం ఉన్న పదార్థాలు తినడం వల్ల దాహం ఎక్కువవుతుంది. అలాగే చెమట, అలసట, నిద్ర లేకపోవడం మరియు అధిక వ్యాయామం కూడా మీకు చాలా దాహం కలిగిస్తాయి.

వాంతులు మరియు విరేచనాలు వాంతులు మరియు విరేచనాలు రెండూ మీ శరీరం చాలా నీటిని కోల్పోతాయి. ఈ వ్యాధులు మీ శరీరం ఎలక్ట్రోలైట్ సమతుల్యతను ప్రభావితం చేస్తాయి. దీని వల్ల డీహైడ్రేషన్, మూర్ఛ మరియు అలసట వంటి సమస్యలు వస్తాయి. కాబట్టి అతిసారం సమయంలో ఉప్పు లేదా పంచదార కలిపిన నీటిని తాగడం వల్ల ఎలక్ట్రోలైట్ సమతుల్యతను కాపాడుకోవచ్చు.

చాలా కార్బోహైడ్రేట్లు మీరు అధికంగా ప్రాసెస్ చేయబడిన ఆహారాలు మరియు కార్బోహైడ్రేట్లు అధికంగా ఉండే ఆహారాలు తీసుకోవడం వలన మీ అధిక దాహానికి కారణం కావచ్చు. కార్బోహైడ్రేట్లు కొవ్వు మరియు ప్రోటీన్ కంటే ఎక్కువ నీటిని గ్రహిస్తాయి. మీరు అధిక కార్బోహైడ్రేట్ ఆహారాన్ని తీసుకున్నప్పుడు ఇది మీకు తరచుగా మూత్ర విసర్జనకు కారణమవుతుంది. మరియు ఇది మీకు అన్ని సమయాలలో దాహం వేస్తుంది.

అధిక రక్తం నష్టం మీ శరీరం నుండి ఎక్కువ రక్తం కారుతున్నప్పుడు, అది మీ శరీరంలోని నీటిని తగ్గిస్తుంది మరియు మీకు దాహం వేస్తుంది. ఈ సమస్య సాధారణంగా ఋతుస్రావం సమయంలో మరియు అల్సర్ దాడులు ఎక్కువగా ఉన్నప్పుడు మహిళల్లో సంభవిస్తుంది. ఋతుస్రావం సాధారణంగా ఈస్ట్రోజెన్ మరియు ప్రొజెస్టెరాన్ స్థాయిలను మార్చడం ద్వారా హార్మోన్ల అసమతుల్యతకు కారణమవుతుంది.

థైరాయిడ్ మరియు మధుమేహం మధుమేహం మరియు థైరాయిడ్ యొక్క ప్రధాన లక్షణాలలో ఒకటి అధిక దాహం. రక్తంలో చక్కెర స్థాయిలు ఎక్కువగా ఉన్నప్పుడు, తగినంత హార్మోన్ స్రావం కారణంగా వారు తరచుగా మూత్రవిసర్జన చేస్తారు. మధుమేహం ఉన్నవారిలాగే, హైపోథైరాయిడిజం ఉన్నవారు దాహాన్ని కలిగించే ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారు.

మానసిక ఒత్తిడి ఒత్తిడి అడ్రినల్ గ్రంధుల పనితీరును ప్రభావితం చేస్తుంది, ఇది తక్కువ రక్తపోటుకు కారణమవుతుంది. దీర్ఘకాలిక ఒత్తిడి దాహం, అలసట మరియు ఆందోళనతో ముడిపడి ఉంటుంది. సరికాని ఆహారం మరియు నిద్ర అనారోగ్య జీవనశైలి మరియు వ్యాధులకు దారితీస్తుంది. కాబట్టి మీ దాహాన్ని తగ్గించుకోవడానికి ఒత్తిడిని అదుపులో ఉంచుకోవడం చాలా ముఖ్యం.

# ఈ చపాతీ తింటే.. త్వరగా బరువు తగ్గుతారు



బరువు తగ్గడానికి చాలా మంది రకరకాల ప్రయత్నాలు చేస్తారు. ప్రతి విషయంలోనూ ప్రత్యామ్నాయాల్ని వెతుక్కుంటుంటారు. ఇటీవల ఎక్కువ మంది ఒకపూట ఆహారం మానేసి గోధుమ పిండితో చేసిన చపాతీ తింటున్నారు. ఇలా తినడంతో బరువు తగ్గడంతో పాటు ఇతర ప్రయోజనాలు కూడా ఉన్నాయని వైద్యులు చెబుతున్నారు. గోధుమ పిండిలో గ్లూటెన్ అనే పదార్థం ఉంటుంది. గ్లూటెన్ సీలియాక్ అనే వ్యాధి వస్తుంది.గోధుమ పిండిని ఎక్కువగా తీసుకుంటే.. కడుపు నొప్పి వస్తుంది. గోధుమ పిండిని ఎక్కువగా తీసుకుంటే.. కడుపు నొప్పి వస్తుంది. గోధుమ పిండికి బదులు వేరే పిండ్లు మీరు రీప్లేస్ చేసుకుంటే ఆరోగ్యంగా ఉంటారు.. త్వరగా బరువు కూడా తగ్గుతారు. అవేంటో చూసేయండి.

**సజ్జ పిండి..** సజ్జ పిండిలో గ్లూటన్ ఉండదు. ఇందులో ప్రొటీన్లు పుష్కలంగా ఉంటుంది. ఫైబర్, ఐరన్, మెగ్నీషియం లాంటి పోషకాలు మీ ఫిట్‌నెస్ పెంచుతాయి. సజ్జలతో చేసిన పదార్థాలను అన్నంలాగా పెద్దమొత్తంలో తినలేం. సజ్జరొట్టి ఆహార పరిమాణమూ తగ్గుతుంది. మీకు ఎక్కువ సేపు ఫిల్లింగ్‌గా ఉంటుంది. ఆలస్యంగా జీర్ణమవుతాయి కాబట్టి త్వరగా ఆకలి వేయదు. ఇలా ఇవి బరువు తగ్గటానికి తోడ్పడతాయి.

**ఓట్స్ పిండి..** రోటీ చేయడానికి ఓట్స్ ఆటాను ఉపయోగించడం ఆరోగ్యకరమైన ఎంపిక. దీనిలో ఆరోగ్యకరమైన కార్బోహైడ్రోట్లు పుష్కలంగా ఉంటాయి. ఇది రోజంతా మీ శక్తి స్థాయిలు తగ్గకుండా ఉంచడంలో సహాయపడుతుంది. ఓట్స్‌లో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. ఇది మీ రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుతుంది. ఓట్స్‌లో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది బరువు తగ్గడానికి ఉపయోగకరంగా ఉంటుంది. ఫైబర్ ఎక్కువగా తీసుకుంటే జీర్ణవ్యవస్థ ఆరోగ్యం మెరుగుపడుతుంది.

**క్వినోవా పిండి..** శరీరానికి కావాల్సిన తొమ్మిది రకాల అమైనో ఆమ్లాలు క్వినోవాలో ఉంటాయి. వీటితో పాటు ప్రోటీన్ పుష్కలంగా లభించే ఈ ధాన్యంలో.. మెగ్నీషియం, కాపర్ వంటి ఖనిజాలూ మిళితమై ఉంటాయి. ఇవి ఎముక ఆరోగ్యానికి, జీవక్రియల పనితీరును మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తాయి. పైగా ఇందులో గ్లూటెన్ ఉండదు కాబట్టి.. శారీరక సత్తువను పెంచుకొని బరువు అదుపులో ఉంచుకోవచ్చు. క్వినోవా పోషకాల పవర్‌హౌస్. దీనిలో ఐరన్, అసంతృప్త కొవ్వులు, యాంటీఆక్సిడెంట్స్, యాంటీ ఇన్ఫ్లమేటరీ ఎఫెక్ట్ పుష్కలంగా ఉంటాయి. క్వినోవా పిండితో చేసిన చపాతీలు మిమ్మల్ని ఎక్కువ సేపు ఫిల్లింగ్‌గా ఉంచుతాయి. మీకు త్వరాగ ఆకలి వేయదు. తద్వారా బరువు పెరగరు.

**తోటకూర విత్తనాల పిండి..** బరువు తగ్గడానికి ప్రయత్నించే ఎవరికైనా తోటకూర విత్తనాల పిండి మంచి ఆహారం. ఈ పిండి చాలా తక్కువగా లభిస్తుంది. ఈ పిండిలో గ్లూటెన్ ఉండదు. ప్రొటిన్ పుష్కలంగా ఉంటుంది. ఇది టెక్నికల్‌గా ధాన్యం కాదుగానీ.. దీనిలో ఉండే ప్రోటీన్లు, ఫైబర్, ఆరోగ్యకరమైన కార్బోహైడ్రేట్లు, సూక్ష్మపోషకాలు మీరు బరువు తగ్గడానికి సహాయపడతాయి. తోటకూర విత్తనాల పిండితో చేసిన రోటీ.. రోగనిరోధక శక్తిని కూడా మెరుగుపరుస్తుంది.

# మధుమేహాన్ని సులభంగా నియంత్రించడానికి ఈ చియా విత్తనాలను ఎలా ఉపయోగించాలో మీకు తెలుసా?






మధుమేహం నేడు ప్రపంచంలో అత్యంత సాధారణ వ్యాధి. మధుమేహంతో బాధ పడే వారి జీవితాలు రోజు రోజుకూ పెరుగుతున్నాయి. మధుమేహం వచ్చిన తర్వాత మనిషి సాధారణ జీవితాన్ని గడపడం చాలా కష్టం. మధుమేహాన్ని అదుపులో ఉంచుకోవడానికి చాలా ఆహారాలు సిఫార్సు చేయబడ్డాయి. కానీ చాలా తక్కువ ఉత్పత్తులు మాత్రమే మంచి ఫలితాలను ఇస్తాయి.

చియా విత్తనాలు అత్యంత ముఖ్యమైన ఆరోగ్య ఆహారాలలో ఒకటి. చియా విత్తనాలు ఖచ్చితంగా ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్యకరమైన ఆహారాల జాబితాలో ఉన్నాయి. ఈ విత్తనాలు బాగా ప్రాచుర్యం పొందటానికి కారణం వాటి ఔషధ గుణాలు. ఇందులోని ముఖ్యమైన ఔషధ గుణాలు ముఖ్యంగా మధుమేహాన్ని నియంత్రిస్తాయి.

చియా విత్తనాలు చియా విత్తనాలు, తినదగిన విత్తనాలు, మెక్సికోలో పెరిగే ఎడారి మొక్క సాల్వియా హిస్పానికా నుండి వచ్చాయి. ఆరోగ్యకరమైన జీవనశైలిని గడపాలనుకునే వారికి చియా విత్తనాలు అవసరం. మీరు దీనికి కొత్త కావచ్చు కానీ ఇది శతాబ్దాలుగా ఉపయోగించబడుతోంది.

ప్రదర్శన ఇందులో ఉండే ఔషధ గుణాల కారణంగా ప్రపంచ వ్యాప్తంగా దీని డిమాండ్ రోజురోజుకు పెరుగుతోంది. చియా అంటే మాయన్ భాషలో బలం అని అర్థం. ఈ చిన్న నలుపు మరియు తెలుపు విత్తనాలు అద్భుతమైన శక్తి బూస్టర్‌గా ఉపయోగించబడతాయి.

పోషకాలు ఈ హోల్‌గ్రెయిన్ హెల్తీ ఫుడ్‌లో ఒమేగా 3 యాసిడ్, ప్రోటీన్, ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్స్ మరియు క్యాల్షియం ఎక్కువగా ఉంటాయి. మీ ఆహారంలో చియా విత్తనాలను జోడించడం వల్ల గుండె మరియు ఎముకల ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది.

బరువు తగ్గడం మీ ఆహారంలో చియా గింజలను చేర్చుకోవడం వల్ల కలిగే ఉత్తమ ప్రయోజనాల గురించి మీకు తెలుసా? ఈ పోషకమైన విత్తనాలు చాలా తక్కువ కేలరీలను అందించడం ద్వారా బరువు తగ్గడానికి మీకు సహాయపడతాయి. ఇందులో ఉండే పీచు ఎక్కువ కాలం ఆకలిగా అనిపించకుండా చేస్తుంది. దాని గొప్పదనం ఏమిటంటే, మీరు దీన్ని ఇతర విత్తనాల మాదిరిగా ఉడికించాల్సిన అవసరం లేదు.

మధుమేహం మీరు డయాబెటిక్ అయితే మీ డాక్టర్ ఖచ్చితంగా మీ ఆహారంలో చియా గింజలను చేర్చుకోవాలని సిఫార్సు చేస్తారు. ఇందులో ఉండే ఫైబర్ మీ శరీరంలో షుగర్ లెవెల్ పెరగకుండా చేస్తుంది. మరియు ఇందులోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు మధుమేహాన్ని నియంత్రించడంలో ప్రధాన పాత్ర పోషిస్తాయి.

ఎలా ఉపయోగించాలి? ఈ బహుముఖ చియా విత్తనాలను మధుమేహ వ్యాధిగ్రస్తులు సులభంగా ఆహారంలో చేర్చుకోవచ్చు. నానబెట్టిన చియా గింజలను కూరగాయలు మరియు పండ్లతో పాటు తినవచ్చు. చియా గింజలను గోధుమలతో కలిపి ఉడికించి తినవచ్చు. మధుమేహ వ్యాధిగ్రస్తులకు ఓట్స్ ఉత్తమ ఆహారంగా పరిగణించబడుతుంది. దీన్ని ఓట్ మీల్ లో కలుపుకుంటే మధుమేహ వ్యాధిగ్రస్తులకు మంచి ఫలితాలు వస్తాయి. మధుమేహ వ్యాధిగ్రస్తులు ఖాళీ కడుపుతో చియా గింజలతో నిమ్మరసం తాగడం చాలా మంచిది.

# వెజిటేరియన్స్ ఇవి తింటే.. ప్రొటీన్స్ లోపం రాదు..!

ప్రొటీన్స్ శరీరానికి అత్యవసరమైన సూక్ష్మ పోషకాలు. జీవక్రియల పనితీరుకు, కండరాలు, ఎముకల దృఢత్వానికి ప్రొటీన్లు చాలా అవసరం. రోగనిరోధక శక్తి పెరగడానికి.. ప్రొటీన్లు అవసరం. శరీరంలోని కణజాలాలు దెబ్బతిన్నప్పుడు వాటిని బాగు చేయడంలో ప్రొటీన్లు తోడ్పడతాయి. శరీరంలోని వివిధ భాగాలకు ఆక్సిజన్ అందించడంలోనూ ప్రొటీన్స్ కీలక పాత్ర పోషిస్తాయి. రోజంతా శక్తివంతంగా ఉండటానికి ప్రొటీన్ సహాయపడుతుంది. ప్రొటీన్ వల్ల ఎక్కువగా ఆహారం తినాలనే కోరిక తగ్గుతుంది.. దీనివల్ల బరువు కంట్రోల్‌లో ఉంటుంది.

రోజుకు ఎంత ప్రొటీన్ తీసుకోవాలనేది మన బరువుపై ఆధారపడి ఉంటుంది. ఆరోగ్యంగా ఉన్నవారు ఒక కిలోకు 0.8 గ్రాముల చొప్పున ప్రొటీన్ తీసుకోవాలి. మీరు నాన్ వెజిటేరియన్స్ అయితే.. గుడ్లు, చికెన్, చేపల నుంచి ప్రొటీన్లను పొందవచ్చు. వెజిటేరియన్స్, వీగన్స్‌కు వాళ్లకు ప్రొటీన్లు కావాలంటే కొన్ని ప్రత్యామ్నాయాలు ఉన్నాయి. ఫ్యాట్ టు స్లిమ్ డైరెక్టర్, పోషకాహార నిపుణురాలు, డైటీషియన్ శిఖా అగర్వాల్ శర్మ ప్రొటిన్ పుష్కలంగా ఉంటే.. వెజిటేరియన్ ఆహార పదార్థాలను మనతో పంచుకున్నారు. అవేంటో చూసేయండి.




**వేరుశనగలు..** వేరుశనగలు ప్రొటిన్ పవర్ హౌస్ అని చెప్పొచ్చు. పప్పుదనుసులు, ఇతర నట్స్ కంటే వేరుశనగలో ప్రొటిన్ ఎక్కువగా ఉంటుంది. వేరుశెనగల్లో మొత్తం 20 అమైనో యాసిడ్స్ ఉన్నాయి. 'అర్జినైన్' అనే ప్రొటీన్ మెండుగా ఉంటుంది.

**శనగలు..** శనగల్లో ప్రొటీన్ పుష్కలంగా ఉంటుంది. శనగలతో ఎన్నో వంటకాలు తయారు చేసుకోవచ్చు. శనగల్లో ఇతర పప్పుధాన్యాల కంటే..18% ప్రొటిన్ ఎక్కువగా ఉంటుంది. శనగల్లో లైసిన్, అర్జినైన్ పుష్కలంగా ఉంటాయి. 100 గ్రాముల శెనగల్లో 19 గ్రాముల ప్రొటీన్లు ఉంటాయి.

**పెసరలు** పెసర్లలోనూ ప్రొటిన్ సమృద్ధిగా ఉంటుంది. పెసరల్లతో పప్పు, కూర, స్వీట్స్ కూడా తయారు చేసుకోవచ్చు. పెసర్లు ఇతర పప్పుధాన్యాలతో పోలిస్తే త్వరగా అరుగుతాయి. వీటిలో ఫెనిలాలనైన్, లూసిన్, ఐసోలూసిన్, వాలైన్, లైసిన్, అర్జినైన్ వంటి ముఖ్యమైన అమైనో ఆసిడ్స్ పుష్కలంగా ఉన్నాయి.

**పన్నీర్..** వెజిటేరియన్స్ పన్నీర్‌తో చేసిన కూరలను చాలా ఇష్టపడుతూ ఉంటారు. 100 గ్రాముల పన్నీర్‌లో 23 గ్రాముల ప్రొటీన్లు ఉంటాయి. కాబట్టి.. తరచూ పన్నీర్‌తో చేసిన వంటకాలు తినడం అలవాటు చేసుకుంటే మంచిది.

**సోయాబీన్స్..** సోయాబీన్స్‌లో ప్రొటీన్లు అధికంగా ఉంటాయి. ఒక కప్పు సోయాబీన్స్‌లో అత్యధికంగా 29 గ్రాముల ప్రొటీన్లు లభిస్తాయి. సోయాబీన్స్ వంటకాలతో తినడమే కాదు.. సోయాపాలను తాగినా ప్రొటీన్లు అందుతాయి.

# మీ శరీరంలో రక్తం తక్కువగా ఉందా.. అయితే ఇది మీ కోసమే..!



మారుతున్న జీవనశైలి కారణంగా చాలా మందికి శరీరంలో రక్తం కొరత సమస్యల బారిన పడుతున్నారు. ఇలాంటి సమస్యలు ఎదురైనప్పుడు శరీరం పట్ల శ్రద్ధ వహించకపోతే పలు రకాల అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశాలున్నాయని ఆరోగ్య నిపుణులు తెలుపుతున్నారు. అయితే ఈ సమస్యతో బాధపడుతున్న వారు తప్పనిసరిగా ఎండు ద్రాక్షను తీసుకోవాలిని చెబుతున్నారు. ఇందులో ఉండే గుణాలు శరీరంలో రక్తంలో కొరతను తగ్గిస్తుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అంతేకాకుండా ఈ ద్రాక్షలో తేనె కలుపుకుని తింటే ఎక్కువ ప్రయోజనకరంగా ఉంటుందని నిపుణులు పేర్కొన్నారు. అయితే దీనిని క్రమం తప్పకుండా తినడం వల్ల ఎలాంటి ప్రయోజనాలు పొందుతారో ఇప్పుడు తెలుసుకుందాం..

**ఎండు ద్రాక్షలో తేనె కలిపి తినడం వల్ల ప్రయోజనాలు:** ఎండు ద్రాక్ష, తేనెలో పోషకాలు పుష్కలంగా లభిస్తాయి. వీటిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల శరీరానికి తగిన పోషకాహారం అందడమే కాకుండా.. రోగాలు కూడా దూరమవుతాయి. ముఖ్యంగా జలుబు, దగ్గు, కఫం వంటి సమస్యలపై ప్రభావవంతంగా పని చేస్తుంది. ఈ రెండింటిలో కాల్షియం, ఐరన్‌తో పాటు అవసరమైన పోషకాల లక్షణాలు ఉంటాయి. వీటిని తినాలంటే ముందుగా 6-7 ఎండు ద్రాక్షలను రాత్రంతా నానబెట్టి ఉంచుకోవాలి. మరుసటి రోజు ఉదయం ఎండు ద్రాక్షలో తేనె మిక్స్ చేసి తినాలి.

**ఈ రెండు కలిపి తినడం వల్ల కలిగే ప్రయోజనాలు:** 1. ఈ మిశ్రమం శరీరంలోని రక్తహీనతను దూరం చేయడమే కాకుండా.. రక్తపోటు నియంత్రిస్తుంది. 2. రక్తపోటు నియంత్రణలో లేని వ్యక్తులు ఎండుద్రాక్ష, తేనె తప్పనిసరిగా తీసుకోవాలి. 3. జీర్ణవ్యవస్థను పటిష్టంగా మార్చడానికి కృషి చేస్తుంది. 4. కడుపు నొప్పి నుంచి ఉపశమనం కలిగిస్తుంది. 5. రక్త ప్రసరణను మెరుగుపరుతుంది 6. చర్మ సమస్యలను దూరం చేస్తుంది.

# చెడు కొలెస్ట్రాల్ సమస్యలతో బాధపడుతున్నారా.. అయితే వీటిని క్రమం తప్పకుండా తాగండి..!

ప్రస్తుతం వేసవి కాలం వెళ్లి వానా కలం వచ్చింది. వాతావరణంలో తేమ వల్ల శరీరంలో పలు రకాల అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశాలున్నాయి. కావున ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆరోగ్య నిపుణులు తెలుపుతున్నారు. లేకపోతే అనారోగ్య సమస్యల బారిన పడే అవకాశాలున్నాయని వారు చెబుతున్నారు. కావున ఎండ కాలంలో లాగే వాన కాలంలో శరీరానికి హైడ్రేట్‌గా ఉంచుకోవమం చాలా మంచిది. శరీరం హైడ్రేడ్‌గా ఉండానికి మార్కెట్ లభించే చాలా రకాల ఉత్పత్తులను వినియోగిస్తున్నారు. కానీ ఇవి ఆశించిన ఫలితాలను ఇవ్వలేకపోతున్నాయి. అంతేకాకుండా ఈ ఉత్పత్తులు శరీరంలో చెడు కొలెస్ట్రాల్‌ను పెంచుతున్నాయి. అయితే కొవ్వు పెరగ కుండా శరీరాన్ని ఎలా హైడ్రేడ్‌గా ఉంచుకోవాలో ఇప్పుడు తెలుసుకుందాం..

**ఆయిల్ ఫాస్ట్ ఫుడ్‌కు దూరంగా ఉండండి:** అధిక కొలెస్ట్రాల్ సమస్య ఉన్నవారు ఆయిల్ ఫాస్ట్ ఫుడ్, జంక్ ఫుడ్లకు దూరంగా ఉండడం చాలా మేలని ఆరోగ్య నిపుణులు తెలుపుతున్నారు. వీటికి బదులుగా.. ఫైబర్ అధిక పరిమాణంలో ఉన్న ఆహారాన్ని తీసుకోవడం చాలా మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. అయితే మార్కెట్‌లో ప్రస్తుతం లభించే కొన్ని ఉత్పత్తుల వల్ల కొలెస్ట్రాల్ సమస్యలను దూరం చేయవచ్చని నిపుణుల అభిప్రాయపడుతున్నారు. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం..

**గ్రీన్ టీ :** గ్రీన్ టీలో కాటెచిన్స్, ఎపిగాల్లోకా, టెచిన్, గాలేట్ అనే మూలకాలు ఉంటాయి. అంతేకాకుడా యాంటీఆక్సిడెంట్స్ లక్షణాలు పుష్కలంగా ఉంటాయి. దీనిని క్రమం తప్పకుండా తాగితే .. శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ మొత్తాన్ని నియంత్రిస్తుందని నిపుణులు తెలుపుతున్నారు.

**ఓట్స్ మిల్క్:** అల్పాహారంలో ఓట్స్ మిల్క్ తిసుకోవడం చాలా మేలు. ఇది అధిక కొలెస్ట్రాల్ స్థాయిలని



తగ్గించడానికి సహాయపడుతుంది. ఇందులో ఉండే బీటా-గ్లూకాన్ మూలకాలు బైల్ సాల్ట్‌తో కలిసి పేగులలో కొలెస్ట్రాల్‌ను నియంత్రిస్తుంది.

**టమాటో జ్యూస్:** టమాటోలో నీటి శాతం ఎక్కువగా ఉంటుంది. కాబట్టి దీనిని జ్యూస్‌లాగా చేసుకుని తాగడం వల్ల శరీరాని మంచి లాభాలు చేకూరుతాయి. ఇందులో ఉండే పీచు అధిక కొలెస్ట్రాల్‌ని తగ్గిస్తుంది.

**సోయా మిల్క్ :** సోయా మిల్క్‌లో కొలెస్ట్రాల్ స్థాయిని నియంత్రించే సామర్థ్యం ఉంటుంది. కావున ఇవి ఆరోగ్యానికి చాలా ఉపయోగకరంగా ఉంటుంది. వీటిని క్రమం తప్పకుండా తాగితే చాలా రకాల శరీరానికి ప్రయోజనాల కలుగుతాయి.

# పుదీనా చట్నీ

వేసవిలో శరీరాన్ని చల్లగా ఉంచడంలో పుదీనా ఎంతగానో సహకరిస్తుంది. అందుకోసం పుదీనా చట్నీ చేసి తరచూ తినవచ్చు. ఇడ్లీ దోసెతో పుదీనా చట్నీ అద్భుతంగా ఉంటుంది. అంతే కాకుండా ఈ చట్నీ వడలు, బోండాతో కూడా తింటే బాగుంటుంది. మీ పుదీనా చట్నీ రుచిగా తినాలనుందా? ఐతే క్రింద పుదీనా చట్నీ కోసం ఒక సాధారణ వంటకం ఉంది. చదివి రుచి చూసి మీ అభిప్రాయాన్ని మాతో పంచుకోండి.

**అవసరమైనవి:** నూనె - 1 టేబుల్ స్పూన్, పప్పు - 1 టేబుల్ స్పూన్, చిక్పీస్ - 1 టేబుల్ స్పూన్, ఉల్లిపాయలు - 8-10, వెల్లుల్లి - 3 రెబ్బలు, పచ్చిమిర్చి - 2,



పుదీనా - 2 కప్పులు, చింతపండు - కొద్దిగా, కొబ్బరి తురుము - 2 టేబుల్ స్పూన్లు, ఉప్పు - రుచికి సరిపడా, నీరు - అవసరమైనంత

**పోపు కోసం...** నూనె - 2 టేబుల్ స్పూన్లు, ఆవాలు - 1 టేబుల్ స్పూన్, కరివేపాకు - కొద్దిగా.

రెసిపీ తయారచేయు విధానం: ముందుగా ఓవెన్‌లో బాణలి పెట్టి, అందులో 1 టీస్పూన్ నూనె పోసి, అది వేడయ్యాక అందులో పోపు దినుసులు వేసి బంగారు రంగు వచ్చేవరకు వేయించి ప్లేటులో పెట్టుకోవాలి. తర్వాత అదే బాణలిలో ఉల్లిపాయలు, వెల్లుల్లిపాయలు, పచ్చిమిర్చి వేసి వేయించి, పుదీనా వేసి కొన్ని సెకన్ల పాటు ముడుచుకునే వరకు వేయించాలి. తర్వాత అందులో కొబ్బరి తురుము, చింతపండు వేసి కాసేపు వేయించి చల్లారనివ్వాలి. తర్వాత దీన్ని మిక్సీ జార్‌లో వేసి కొద్దిగా నీళ్లు, రుచికి సరిపడా ఉప్పు వేసి బాగా గ్రైండ్ చేసుకోవాలి. తర్వాత ఒక గిన్నెలోకి రుబ్బిన చట్నీని తీసుకోవాలి. తర్వాత ఓవెన్‌లో చిన్న బాణలి పెట్టి అందులో నూనె పోసి వేడి చేసి ఆవాలు, కరివేపాకు వేసి చట్నీలో పోస్తే పుదీనా చట్నీ రెడీ.



# జూనోటిక్ వ్యాధుల పట్ల అప్రమత్తం

శ్రీకాకుళం: జూనోటిక్ అంటువ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వ్యాధుల నివారణకు చైతన్యమే చక్కని పరిష్కారమని, వీటిపట్ల అవగాహన తప్పనిసరిగా పెంపొందించుకోవాలని పశు సంవర్ధకశాఖ జిల్లా సంయుక్త సంచాలకులు డా.యం.కిశోర్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక వెటర్నరీ పోలీక్లినిక్ లో ప్రపంచ జూనోసిస్ దినోత్సవ కార్యక్రమం పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జంతువుల నుండి మనుషులకు సంక్రమించే వ్యాధులను జూనోటిక్ వ్యాధులు అంటారని తెలిపారు. ఈ జూనోటిక్ వ్యాధులు గాలి, నీరు, ఆహారం, కలుషితమైన పశు ఉత్పత్తులను వినియోగించడం ద్వారా ఎక్కువగా వ్యాపిస్తాయని, వైరస్, బాక్టీరియా, పరాన్నజీవుల ద్వారా ఈ జూనోటిక్ వ్యాధులు వ్యాపించి మనుషుల్లో ప్రాణనష్టం కల్గిస్తాయని చెప్పారు. వైరస్ ద్వారా సంక్రమించే వ్యాధుల్లో ప్రాణాంతకమైన వ్యాధి రేబిస్ అని, పిచ్చికుక్క కరవడం ద్వారా సోకే ఈ వ్యాధి వలన మన దేశంలో ఏటా 30 వేల మంది ప్రాణాలు కోల్పోతున్నట్లు ఆయన వివరించారు. అలాగే పందుల ద్వారా వచ్చే మెదడు వాపు వ్యాధి వల్ల కూడా ఎంతోమంది చిన్నపిల్లలు మరణిస్తున్నారని అన్నారు. జూనోటిక్ వ్యాధులు ఎక్కువగా పశువులు, జంతువులతో సన్నిహితంగా వుండే వారికి, వృతిరీత్యా వాటితో సంబందం వుండే వారికి త్వరగా సంక్రమిస్తాయని, కుక్కలతో సన్నిహితంగా ఉన్న వారికి రాబీస్ మరియు హైడాటిడోసిస్ వ్యాధులు, కొమ్ములు, చర్మం, ఎముకలతో సంబంధం వుండే పరిశ్రమలలో పనిచేసేవారికి, కసాయి వారికి దొమ్మరోగం, డైరీఫారాలలో పనిచేసే వారికి, పశు వైద్య సిబ్బందికి బ్రూసెల్లోసిస్ వ్యాధి, కలుషితమైన పాలు త్రాగేవారికి క్షయ, పౌల్ట్రీ ఫారాలలో పనిచేసే వారికి సిట్టకోసిస్ అనే శ్వాసకోశ వ్యాధి, ఎలుకలు ఎక్కువగా వుండే గిడ్డంగుల్లో మెదడువాపు తదితర వ్యాధులు సంభవించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. ఈ వ్యాధుల నివారణకు ప్రజలు అవగాహన పెంపొందించుకొని, ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని కోరారు. జూనోటిక్ వ్యాధుల నివారణ పట్ల ప్రజలను చైతన్యవంతులను చేసేందుకు ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఏడాది జూలై 6వ తేదీన ప్రపంచ జూనోసిస్ దినోత్సవాన్ని నిర్వహించుకోవడం జరుగుతుందని ఆయన గుర్తుచేసారు. ఈ సందర్భంగా జిల్లాలో గల అన్ని పశు వైద్యశాలల్లో అవగాహన సదస్సులు నిర్వహించి వీధికుక్కలకు, పెంపుడు కుక్కలకు ఉచితంగా రాబీస్ వ్యాధి నివారణ టీకాలు వేసేందుకు చర్యలు చేపట్టడం జరిగిందని అన్నారు. ఈ వ్యాదుల పట్ల అవగాహన పెంచుకొనేందుకు ప్రతీ ఒక్కరిని చైతన్యం చేసే ఈ కార్యక్రమంలో ప్రతీ ఒక్కరు భాగస్వాములై సురక్షితమైన జీవనానికి నాంది పలకాలని ఆయన ఆకాంక్షించారు.తొలుత రేబిస్ వ్యాధికి మందును కనిపెట్టిన ప్రముఖ శాస్త్రవేత్త లూయిస్ పాశ్చర్ చిత్రపటానికి పూలమాలను వేసి జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. తదుపరి అవగాహన కరపత్రాలను, గోడ పత్రికలను సిబ్బందితో కలసి విడుదల చేసిన ఆయన కుక్కలకు టీకాలు వేసి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అనంతరం శ్రీకాకుళం పశు సంవర్ధక శాఖలో సహాయ సంచాలకులుగా విధులను నిర్వహించి విశాఖపట్నంకు బదిలీ అయిన డా. మాదిన ప్రసాదరావును సిబ్బందితో కలిసి ఆయన ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సంయుక్త సంచాలకులు మాట్లాడుతూ అన్నదాతకు అండగా, విధి నిర్వహణలో సవ్యసాచిగా, మూగజీవాల పట్ల వరప్రసాదంగా ప్రసాదరావు తన విధులను నిర్వహించి సిబ్బందికి మార్గదర్శిగా నిలిచారని సంయుక్త సంచాలకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉప సంచాలకులు డా. ఎం.జగన్నాథం, డా. పి.టి.మనోజ్ కుమార్, సహాయ సంచాలకులు డా. మాదిన ప్రసాదరావు, డా. పి.మోహినీ కుమారి, డా.వై.వి.కృష్ణారావు, విశ్రాంత సంయుక్త సంచాలకులు డా.ఎం.నర్సింహులు, డా.కిశోర్, డా.జోష్, ఆశాలత, దిలీప్, మధు, దమయంతి, లలిత, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ జూనోసిస్ దినోత్సవ వేడుకలు



పార్వతిపురం: ప్రపంచ జూనోసిస్ దినోత్సవాన్ని స్థానిక ప్రాంతీయ పశువైద్యశాలలో ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా ప్రభుత్వ శాఖ అధికారి డాక్టర్ ఎ.ఈశ్వరరావు కుక్కలకు ఉచిత రాబిస్ వ్యాధి నిరోధక టీకాలు వేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జంతువుల నుండి మనుషులకు వ్యాధులు సంక్రమిస్తాయని, జంతువుల నుండి మనుషులకు వ్యాధులు రాకుండా ముందు జాగ్రత్తగా జంతువులకు టీకాలు వేయించాలన్నారు. రేబిస్, స్వైన్ ఫ్లూ, బర్డ్ ఫ్లూ, ఆంత్రాక్స్, బ్రూసిల్లో సిస్ వంటి వ్యాధులు జంతువుల నుండి సంక్రమిస్తాయని తెలిపారు. కావున జంతువులు పెంచుకునే యజమానులు వాటికి సకాలంలో టీకాలు వేయించి వ్యాధులు బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సుమారు 400 కుక్కలకు రాబిస్ వ్యాధి నిరోధక టీకాలు వేసినట్లు తెలిపారు. ప్రపంచ జూనోసిస్ దినోత్సవాన్ని ప్రజలకు అవగాహన కలిగించుటకు ఈ కార్యక్రమాన్ని జిల్లాలో అన్ని మండల పశు వైద్య కేంద్రాల్లో నిర్వహించడం జరిగిందని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు బి. శ్రీనివాసరావు, మండల పశువైద్యాధికారి బి. చక్రధర్, సిబ్బంది పాల్గొన్నారు.

# కర్ణాటక కాంగ్రెస్ ఎమ్మెల్యే ఇంట్లో కీలక పత్రాలు స్వాధీనం

బెంగళూరు: ఆదాయానికి మించిన అక్రమాస్తులు సంపాధించారని ఆరోపిస్తూ కర్ణాటక మాజీ మంత్రి, బెంగళూరు నగరంలోని చామరాజపేట శాసన సభ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే బి.జడ్. జమీర్ అహమ్మద్ ఖాన్ మీద ఎఫ్ఐఆర్ నమోదు చేసిన ఏసీబీ అధికారులు ఆయన ఇంటి మీద, ఆయనకు చెందిన కార్యాలయాలు, అపార్ట్ మెంట్ లో సోదాలు చేశారు.

ఈడీ అధికారుల ఆదేశాల మేరకు కేసు నమోదు చేసిన ఏసీబీ అధికారులు మంగళవారం వేకువ జామున ఐదు ప్రాంతాల్లో దాడులు చేసి సుమారు 8 గంటలకు పైగా సోదాలు చేశారు. ఏసీబీ అధికారుల సోదాల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యే జమీర్ అహమ్మద్ ఖాన్ అపార్ట్ మెంట్ లోని ఫ్లాట్ లో 25 సజీవంగా ఉన్న బుల్లెట్లు స్వాధీనం చేసుకున్నారని, ఆ బులెట్లు ఎక్కడి నుంచి వచ్చాయని ఆరా తీస్తున్నారని కన్నడ మీడియా అంటోంది.

మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే ఆదాయానికి మించిన అక్రమాస్తులు సంపాధించారని ఆరోపిస్తూ కర్ణాటక మాజీ మంత్రి, బెంగళూరు నగరంలోని చామరాజపేట శాసన సభ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే బి.జడ్. జమీర్ అహమ్మద్ ఖాన్ మీద ఎఫ్ఐఆర్ నమోదు చేసిన ఏసీబీ అధికారులు ఆయన ఇంటి మీద, ఆయనకు చెందిన కార్యాలయాలు, అపార్ట్ మెంట్ లో సోదాలు చేశారు.

ఈడీ ఆదేశాలు ఈడీ అధికారుల ఆదేశాల మేరకు కేసు నమోదు చేసిన ఏసీబీ అధికారులు బెంగళూరులోని జమీర్ అహమ్మద్ ఖాన్ కు చెందిన ఐదు ప్రాంతాల్లో దాడులు చేసి సోదాలు చేస్తున్నారు..ఇప్పటికే ఈడీ అధికారులు సేకరించిన నివేదిక ఏసీబీ అధికారుల చేతికి చిక్కడంతో అధికారులు ఊహించని విధంగా కాంగ్రెస్ పార్టీ ఏమ్మెల్యే జమీర్ అహమ్మద్ ఖాన్ కు ఊహించని షాక్ ఇచ్చారు.

ప్యాలెస్ లాంటి ఇల్లు ఆదాయానికి మించిన అక్రమాస్తులు సంపాధించారని ఆరోపిస్తూ కర్ణాటక మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే బి.జడ్. జమీర్ అహమ్మద్ ఖాన్ మీద ఎఫ్ఐఆర్ నమోదు చేసిన ఏసీబీ అధికారులు ఆయన కంటోన్మెంట్ రైల్వేస్టేష సమీపంలోని ఇంటి మీద, సిల్వర్ ఓకే అపార్ట్ మెంట్ లోని త్రిబుల్ బెడ్ రూమ్ ఫ్లాట్ లో, సదాశివనగర్ లోని ఆయన గెస్ట్ హౌస్, బనశంకరిలోని జీకే అసోసియేట్స్ కార్యాలయం, కలాసాపాళ్యలోని ఆయనకు చెందిన నేషనల్ ట్రావెల్స్ కార్యాలయాల్లో ఏసీబీ అధికారులు దాడులు చేసి వివరాలు సేకరించా.

25 బుల్లెట్లు సీజ్! కాంగ్రెస్ ఎమ్మెల్యే జమీర్ అహమ్మద్ ఖాన్ కు చెందిన సిల్వర్ ఓకే అపార్ట్ మెంట్ లోని త్రిబుల్ బెడ్ రూమ్ ఫ్లాట్ లో 25 సజీవంగా ఉన్న బుల్లెట్లు స్వాధీనం చేసుకున్నారని ప్రముఖ కన్నడ టీవీ చానల్ తెలిపింది. ప్రింటర్ వెంట తీసుకెళ్లిన ఏసీబీ అధికారులు జమీర్ అహమ్మద్ ఖాన్ కు చెందిన అనేక పత్రాలను జిరాక్స్ తీసుకుని ఆ పత్రాలు వెంట తీసుకెళ్లారని సమాచారం.



పెద్ద ప్యాలెస్ మీద కన్నుపడింది బెంగళూరు కంటోన్మెంట్ రైల్వేస్టేషన్ సమీపంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే జమీర్ అహమ్మద్ భారీ బంగ్లా నిర్మించాడు. ఇదే బంగ్లాలో జమీర్ అహమ్మద్ ఖాన్ నివాసం ఉంటున్నారు. ప్యాలెస్ లాంటి భారీ బంగ్లా నిర్మించినప్పంటి నుంచి ఆయన మీద ఐటీ శాఖ అధికారులు కన్నువేశారు. జమీర్ అహ్మద్ ఖాన్ బంగ్లా చూడటానికి బయట నుంచి ప్యాలెస్ లాగా ఉంటుంది.

ఎమ్మెల్యేకి ఆధాయం ఎక్కడి నుంచి వస్తోంది? అంత పెద్ద బంగ్లా నిర్మించడానికి జమీర్ అహమ్మద్ ఖాన్ కు ఎక్కడి నుంచి ఆధాయం వస్తోంది అంటూ ఆరా తీశారు. ఇదే సమయంలో నేషనల్ ట్రావెల్స్ మీద ఐటీ శాఖ అధికారులు చాలా కాలంగా కన్ను వేశారని సమాచారం. ఇప్పుడు జమీర్ అహమ్మద్ ఖాన్ మీద ఏసీబీ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారు ? అని వేచిచూడాలని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

# సచివాలయాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



పార్వతీపురం (సీతానగరం): సీతానగరం మండలం పెద్ద భోగిల గ్రామ సచివాలయాలను జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ బుధ వారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వాహన మిత్ర లబ్ధిదారుల జాబితాను గ్రామ సచివాలయంలో ప్రదర్శించాలని ఆదేశించారు. వాహన మిత్ర లబ్ధిదారులు ఎవరైనా దరఖాస్తు చేసుకున్నారా

? అని ఆరా తీశారు. వాహన మిత్రకు గడువు గురు వారంతో ముగుస్తుందని ఆయన చెప్పారు. అర్హులైన లబ్ధిదారులు ఆన్ లైన్ లో దరఖాస్తు చేయాలని సూచించారు. అమ్మ ఒడి పథకం లబ్ధిదారుల ఆకనాలెడ్జ్మెంట్ లను పూర్తి చేయాలని సూచించారు. మ్యుటేషన్ లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని ఆదేశించారు. సచివాలయ సిబ్బంది బయోమెట్రిక్ హాజరును పరిశీలించారు. సిబ్బంది సకాలంలో విధులకు హాజరు కావాలని ఆయన అన్నారు. సచివాలయాలు మంచి సేవలు అందించాలని ఆయన పేర్కొన్నారు. ప్రజల అర్జీలు, సమస్యలను పరిష్కరించాలని ఆయన చెప్పారు. సచివాలయం నిర్వహణ పక్కాగా ఉండాలని ఆయన స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ జొన్నడ కరేజమ్మ, వి ఆర్ ఓ కుమార్ స్వామి, 1,2 సచివాలయాల డిజిటల్ అసిస్టెంట్లు అలేఖ్య, పల్లవి, సిబ్బంది ,తదితరులు పాల్గొన్నారు.

# యూపీలో వింతశిశువు జననం - 4కాళ్ళు, 4చేతులతో శిశువు

ఉత్తరప్రదేశ్: ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో ఒక వింత శిశువు జన్మించింది. ఉత్తరప్రదేశ్లోని హర్దోయ్ లో ఓ మహిళ ప్రసవించిన బిడ్డ నాలుగు చేతులు నాలుగు కాళ్లతో ఉండడం స్థానికంగా ఉన్న ప్రజలను విస్మయానికి గురి చేసింది. నాలుగు కాళ్ళు నాలుగు చేతులతో పుట్టిన బిడ్డను చూడడానికి ఆసుపత్రిలో జనం గుమిగూడారు. ఇదెక్కడి విచిత్రం అంటూ ప్రతి ఒక్కరూ ఆశ్చర్యానికి గురయ్యారు. ఇక డాక్టర్లు సైతం ఆ వింత శిశువును చూసి షాక్ అయ్యారు.



యూపీలో వింత శిశువు జననం హర్దోయ్ లోని షహాబాద్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో కరీనా అనే మహిళ గత వారం పాపకు జన్మనిచ్చింది . జూలై 2వ తేదీన ఆమె ప్రసవ నొప్పులు రావడంతో ఆసుపత్రికి తీసుకువెళ్లగా, అదేరోజు ఆమెకు వైద్యులు డెలివరీ చేశారు. నార్మల్ డెలివరీ కాకపోవటంతో సిజేరియన్ చేశారు. అయితే అంతకు ముందు స్కానింగ్ చేసిన వైద్యులు కవల పిల్లలు ఉన్నట్టు భావించారు. కానీ తీరా డెలివరీ చేసిన తర్వాత ఖంగు తిన్నారు. ఇక చిన్నారి నాలుగు కాళ్ళు, నాలుగు చేతులతో పుట్టడంతో చిన్నారిని చికిత్స నిమిత్తం ఆసుపత్రి వైద్యులు షహాబాద్ నుంచి హర్దోయ్ కి, ఆపై లక్నోకు పంపించారు.

కవలపిల్లలు పుట్టాల్సి ఉన్నా ఒక శిశువు ఎదగకపోవటంతోనే ఇలా పుట్టిన నవజాత శిశువు కడుపుకు అదనపు చేతులు మరియు కాళ్లు అతుక్కుని ఉన్నట్టు గుర్తించిన క్రమంలో ఇక ఈ ఘటనపై వైద్యాధికారి వివరాలు వెల్లడిస్తూ ఇది కవలల కేసు అని, మరో చిన్నారి కూడా పూర్తిగా ఎదగాల్సి ఉన్నా ఎదగలేదని, ఫలితంగా శిశువు నాలుగు కాళ్ళు, నాలుగు చేతులతో జన్మించిందని తెలిపారు. ఇదిలా ఉంటే జనవరి 17వ తేదీన బీహార్లోని కతిహార్ లో కూడా ఇదే తరహాలో నాలుగు చేతులు నాలుగు కాళ్లతో ఒక చిన్నారి జన్మించింది. అంతకుముందు డిసెంబర్ 2021 లో కూడా మూడు చేతులు మూడు కాళ్లతో బిడ్డ జన్మించాడు.

దేవతా ప్రతిరూపంగా చెప్పుకుంటున్న స్థానికులు అయితే ఇలాంటి ఘటనలు జరిగినప్పుడల్లా ప్రజలు వారిని దేవతా ప్రతిరూపాలుగా అభివర్ణించడం ప్రధానంగా కనిపిస్తుంది. గతంలోనూ నాలుగు చేతులు, కాళ్లతో పుట్టిన బిడ్డను దేవత అవతారంగా భావించిన స్థానికులు పూజలు చేశారు. ఇక తాజాగా పుట్టిన నాలుగు కాళ్ళు నాలుగు చేతుల శిశువును దేవతకు ప్రతిరూపమని చెప్పుకుంటున్నారు. ఇక తన బిడ్డ వింత పరిస్థితిని చూసిన తల్లిదండ్రులు బిడ్డ పరిస్థితిపై ఆందోళన చెందుతున్నారు.

# 8న శ్రీకాకుళంలో జాబ్ మేళా

శ్రీకాకుళం: జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకుల కొరకు ఈ నెల 8న శ్రీకాకుళం నగరంలో జాబ్ మేళా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి జి.శ్రీనివాసరావు పేర్కొన్నారు. శ్రీకాకుళం మెడ్ ప్లస్ ఫార్మసీ నందు గల అప్రెంటీస్, కస్టమర్ సర్వీస్ అసోసియేట్ (సిఎస్ఎ), ఫార్మసిస్ట్ పోస్టులలో పనిచేయుటకు ఈ జాబ్ మేళాను నిర్వహించనున్నట్లు ఆయన చెప్పారు. ఈ మేరకు బుధవారం ఆయన ఒక ప్రకటన జారీచేసారు. అప్రెంటిస్ పోస్టులు 20 ఉన్నాయని, వీటికి 10వ తరగతి లేదా ఇంటర్, డిగ్రీ విద్యార్హత కలిగి 18 నుండి 24ఏళ్ల లోపు వయస్సు ఉండాలన్నారు. వీరికి నెలకు రూ.9,084/-లు జీతం చెల్లించబడుతుందని తెలిపారు. సిఎస్ఎ పోస్టులు 10 ఉన్నాయని వీటికి 10వ తరగతి లేదా ఇంటర్, డిగ్రీ విద్యార్హత కలిగి 18 నుండి 32ఏళ్ల లోపు వయస్సు ఉండాలని, వీరికి నెలకు రూ.10,000/-లు జీతంతో పాటు పి.ఎఫ్ మరియు ఇ.ఎస్.ఐ వర్తించబడుతుందని చెప్పారు. అలాగే 10 ఫార్మసిస్ట్ పోస్టులకు గాను బి.ఫార్మసీ లేదా డి.ఫార్మసీ లేదా ఎం.ఫార్మసీ మరియు పిసిఐ విద్యార్హత కలిగిన వారు ఈ పోస్టులకు అర్హులని, వీరికి వయసుతో నిమిత్తం లేదని అన్నారు. వీరికి నెలకు రూ.11,000/-లు జీతంతో పాటు పి.ఎఫ్ మరియు ఇ.ఎస్.ఐ వర్తించనుందని ఆయన ఆ ప్రకటనలో స్పష్టం చేసారు. ఆసక్తి గల నిరుద్యోగ యువతీ యువకులు తమ విద్యార్హత , ఉద్యోగ అనుభవ వివరాలను www.ncs.ap.gov.in వెబ్ సైట్ నందు నమోదు చేసుకొని జూలై 8న ఉదయం 10.00గం.లకు గవర్నమెంటు ఐ.టి.ఐ, హాస్పిటల్ జంక్షన్, బలగ రోడ్డు, శ్రీకాకుళంకు తమ బయోడేటా, సర్టిఫికేట్లు, ఆధార్ కార్డు మరియు రెండు పాస్ ఫొటోలతో హాజరుకావాలని ఆయన పిలుపునిచ్చారు.

# గాజువాకలో జగ్జీవన్ వర్ధంతి



గాజువాక, (విశాఖ సమాచారమ్): బుధవారం పెదగంట్యాడ జంక్షన్ దుర్గవానిపాలెం వద్ద బాబు జగ్జీవన్ రామ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ గారి 36 వర్ధంతి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గాజువాక నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ తిప్పల నాగిరెడ్డి గారు, మాజీ శాసనసభ్యులు చింతలపూడి వెంకట్రామయ్య, మంత్రి రాజశేఖర్ గారు విచ్చేసి బాబు జగ్జీవన్ రావు గారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది అనంతరం ఎమ్మెల్యే నాగిరెడ్డి గారు మాట్లాడుతూ మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ గారు బీహార్ రాష్ట్రంలో జన్మించి అంచెలంచెలుగా విద్య అభ్యసించి ఉన్నతమైన చదువులు చదువుకొని అయినా ఈ దేశ ఉపప్రధానిగా చేసి కేంద్రంలో 5 మంత్రి పదవులు చేపట్టి కార్మిక శాఖ , రక్షణ శాఖ, వ్యవసాయ శాఖ , పోస్టల్ డిపార్ట్మెంట్, నీటిపారుదల శాఖగా, అనేక సేవలు చేపట్టి దేశానికి గర్వించే విధంగా చేపట్టడం జరిగింది డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు ఈ యొక్క భారత రాజ్యాంగాన్నే పొందుపరిచి రచించి దాన్ని పార్లమెంట్ లో బాబు జగ్జీవన్ రావు గారు అమలు పరిచే విధంగా కృషిచేసి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు పెట్టిన రాజ్యాంగంలో పొందుపరచిన రిజర్వేషన్లు అమలు పరిచే విధంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారు, కృషి చేశారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు, భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రావ్ గారు దళిత వర్గాలకు రెండు కళ్లు ఇలాంటివారిని భారత రాజ్యాంగంలో పొందుపరిచిన రిజర్వేషన్లు కొనసాగే విధంగా కృషి చేయాలని ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి గారు అన్నారు

ఈ కార్యక్రమంలో దుర్గవాని పాలెం ప్రెసిడెంట్ గంట్యాడ గురుమూర్తి ,మరిపూడి పరదేశి, మంత్రి రాజశేఖర్, ధర్మాల శ్రీనివాస్ రెడ్డి, కాకినాడ పెంటారావు, ములకలపల్లి వెంకటేష్ గంట్యాడ పైడిరాజు, ఎర్రబెల్లి వెంకటరమణ, ములకలపల్లి చిన్నారావు, కాకినాడ అప్పారావు, అంజూరు దీపక్, వనజాక్షి , మంత్రి శంకర్ నారాయణ, బోర గౌతమ్, బేకటి శ్రీను, గంట్యాడ పైడికొండ, అని పెద్ద రమణ, డాక్టర్ రాజారావు, ములకలపల్లి పెంటారావు, కనితి శివ, వంగలపూడి శ్రీను , గంట్యాడ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ 121వ జయంతి సందర్భంగా నెహ్రూ యువ కేంద్రం ఆద్వర్యంలో రక్తదానం శిబిరం



శ్రీకాకుళం: రక్త దానం చేయండి ప్రాణదాతగా నిలవాలని సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు జి.ఆర్.రాధిక అన్నారు. భారత ప్రభుత్వం యువజన వ్యవహారాలు మరియు క్రీడలు మంత్రిత్వ శాఖ నెహ్రూ యువ కేంద్రం, యువజన సర్వీసులు శాఖ సెట్ శ్రీ మరియు రెడ్ క్రాస్ సొసైటీ సంయుక్త ఆద్వర్యంలో శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ 121వ జయంతి సందర్భంగా బుధవారం రక్తదాన శిబిరం రెడ్ క్రాస్ కార్యాలయంలో నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు జి.ఆర్.రాధిక పాల్గొని రక్తదాన శిబిరం ప్రారంభించి యువతనుద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువజన అధికారి కె.వెంకట్ ఉజ్వల్, యువజన సర్వీసులు శాఖ సెట్ శ్రీ సి.ఇ.ఓ బి.వి.ప్రసాదరావు, రెడ్ క్రాస్ స్టేట్ వైస్ చైర్మన్ పి.జగన్మోహన్ రావు, జిల్లా ఎంప్లాయిమెంటు అధికారి జి.శ్రీనివాసరావు మరియు ఎన్.వై.కె. కార్యాలయం గణాంకాధికారి మరియు కార్యక్రమ సహాయకులు డి.శ్రీనువాసరావు మరియు యువతీయువకులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 33 యూనిట్లు రక్తం సేకరించడమైనది.

# అల్లూరి సీతారామరాజుపై వందేళ్లనాటి ఆంధ్రపత్రిక అరుదైన కథనం

మోడీ చేతుల మీదుగా అల్లూరి సీతారామరాజు విగ్రహావిష్కరణ జరిగింది జాతి అల్లూరిని మరోసారి ఘనంగా స్మరించుకుంది ఈ సందర్భంగా రకరకాల కథనాల్ని మీడియా వెలువరించింది మరీ సోషల్ మీడియాలో అల్లూరికి నెగెటివ్ స్టోరీలు కూడా కొందరు పోస్ట్ చేసి, తమ తత్వాల్ని ప్రదర్శించుకున్నారు.

ఒకాయన రాశాడు "అల్లూరికి తుపాకీ శిక్షణ ఇచ్చిన వీరుడి స్మరణేది" అని సరే, అంగీకరిద్దాం, చాలామందికి తెలియకపోవచ్చు, సోకాల్డ్ కథనాలు వెలువరించే మీడియాకు కూడా తెలియకపోవచ్చు నువ్వు రాస్తున్నావ్ కదా, సంతోషం ఇంకెందుకు విమర్శ..? అలాగే మరొకటి ఇంకొకాయన ఇంకా ముందుకు వెళ్లి "ఓ రెవిన్యూ అధికారి రామరాజు తండ్రికి బాగా దోస్త్, పోడు పేరిట 60 ఎకరాలు రాసిచ్చేశాడు, తీరా బ్రిటిష్ పోలీసులు వ్యతిరేకించేసరికి, దాన్ని కాపాడుకోవడానికి రామరాజు వాళ్లపై తిరుగుబాటు చేశాడు ఇది స్వాతంత్ర్యపోరాటమా..? నన్ను ఈ పోలీసు వేధింపుల నుంచి తప్పిస్తే నేపాల్ వెళ్లి సన్యాసుల్లో కలిసిపోతాను అని లెటర్ పెట్టుకున్నాడు తను సాహసియా..? భీరువా..?" అంటూ రాస్తూ పోయాడు

60 ఎకరాల భూమిని కాపాడుకోవడం కోసం రామరాజు అంత పెద్ద బ్రిటిష్ సైన్యాన్ని లొంగదీసుకుంటానని అనుకుని తిరుగబడ్డాడా..? ఏమిటీ వాదన..? సాహసి కాకపోతే ఏకంగా పోలీస్ స్టేషన్లపైకే చెప్పిమరీ దాడులు ఎలా చేశాడు..? తన పోరాటకాంక్షను నమ్మకపోతే అంతగా మన్యం పల్లెలు తన వెంట ఎందుకు నిలబడ్డాయి..? సరిగ్గా ఈ సమయంలోనే ఎందుకీ వక్ర కథనాలు..? చరిత్రలో అల్లూరి ఓ స్ఫూర్తి పాఠం, అదలా ఉండనివ్వండి కొత్తగా తన కథకు మకిలి పూయడం దేనికి..?

కృష్ణ నటించిన అల్లూరి సీతారామ రాజులో చూపించినట్టుగా అల్లూరి వేషధారణ అలా ఉండేది కాదనీ, ఖాకీ బట్టల్లో ఉండేవాడనీ, కృష్ణ ఓవర్ డ్రామా కోసం ఆ పాత్రకు అలా రూపకల్పన చేయించాడనీ మరో విమర్శ కానివ్వండి, క్రియేటివ్ ఫ్రీడం, అదేమీ కించపరిచేదిగా లేదుగా ఎవడూ అల్లూరి చరిత్రను తీయడానికి ముందుకురానివేళ తనొక్కడే అనేక కష్టనష్టాలకోర్చి సినిమా తీశాడు అభినందించలేమా..? మరీ ఈ క్షుద్ర దర్శక రాజమౌళి తరహాలో వికృత, వికట బాష్యానికి, వక్రీకరణలకు దిగలేదు కదా

ఇవి చదువుతుంటే https://vyus.in/ సైటులో విప్లవ జ్యోతి అల్లూరి ఇంటర్వ్యూ అని ఓ కథనం కనిపించింది బాగుంది అప్పుడెప్పుడో వందేళ్ల క్రితం నాటి ఇంటర్వ్యూ చదువుతుంటే ఆసక్తిగా అనిపించింది అది యథాతథంగా (అక్కడక్కడా ఆటవిక అనుయాయులు వంటి పదప్రయోగాలు పంటి కింద రాళ్లలా ఇబ్బంది పెడతాయి నిజానికి ఇది ఇంటర్వ్యూయో, అక్కడ జరిగినది తెలుసుకుని రాసిన కథనమో అంతుపట్టదు శైలి కూడా ఒకింత అయోమయమే అల్లూరి చెప్పినట్టుగా రాయబడిన ఈ ఎపిసోడ్‌లో అల్లూరి సూక్ష్మ శరీరం, దాని ప్రయాణం, తపోఫలితాల వివరణలు కొంత సందిగ్ధతకూ గురిచేస్తాయి మనలను ఈ క్లిప్పింగ్ దొరికితే బాగుండు)

(1923, ఏప్రిల్ 23, ఆంధ్ర పత్రిక)

అది 19 ఏప్రిల్ 1923 వ సంవత్సరం. విప్లవ జ్యోతి అల్లూరి సీతారామరాజు ఈనాడు పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న అన్నవరానికి విచ్చేసారు. అది ప్రొద్దున ఆరు గంటల ముప్పై నిముషాల సమయం. ఉన్నట్టుండి అల్లూరి సీతారామరాజు అయిదుగురు ప్రముఖ అనుచరులతో మరికొంత మంది తన ఆటవిక అనుయాయులతో అన్నవరం కొండ గుట్ట మెట్లెక్కారు. అక్కడ ఆయన రాకతో అమితానందముతో కొందరు, ఏమి జరగబోతోందో అన్న ఆత్రముతో కొందరు ప్రజలు అక్కడ గుంపులుగా చేరారు. అపుడే బహిర్భూమి నుండి విచ్చేస్తున్న ఓ ఇరవై ఏళ్ళ యువకుడు ఈ వార్త విని అతి సంతోషముతో అతి త్వరగా కాల కృత్యాలు తీర్చుకుని, స్నానం అయిందనిపించి పరుగున అన్నవరం కొండ వద్దకు చేరుకున్నారు. ఆ యువకుడు పేరు చెరుకు నరసింహా రావు.

అన్నవరం స్వామి వారి దర్శనం కొందరు అనుచరులు చేసిరి. రాజు గారు తాను స్నానమొనర్చలేదని, దర్శనం చేసుకోలేను అని అక్కడ ఉన్న సత్రములో కూర్చున్నారు. ఆ వెంటనే అన్నవరం పోలీస్ స్టేషన్ వద్దకు వచ్చి అక్కడ ఉన్న కుర్చీలో కూర్చుని పోలీస్ కానిస్టేబుల్ ని పోలీస్ స్టేషన్లో ఉన్న ఆయుధాల వివరాలు అన్నీ తీసికుని వాటిని స్వాధీనం చేసుకున్నారు అల్లూరి సీతారామరాజు.

అక్కడకు వెళ్లిన ఆ యువకుడు బక్క పలుచగా, గడ్డం పెంచి, మోమున నామము, ఖద్దరు ఖాకీ నిక్కరు, ఖద్దరు చొక్కా ధరించి, చేతిలో ఒక పేము బెత్తము పట్టి అమిత తేజస్సుతో, నవ్వు మొగముతో, చురుకైన చూపులతో, పాదాలకు చెప్పులు కూడా లేకుండా ఉన్న అల్లూరి వారిని మీరు ఏ సంవత్సరంలో జన్మించారని అడిగారు. తను హేవిళంబి నామ సంవత్సరంలో జన్మించాను అని తన వయస్సు 26 ఏళ్ళు అని చెప్పారు.

అల్లూరి వారి పక్కన ఒక వస్తాదు వలె పొట్టిగా అయిదడుగుల ఎత్తు, ధోవతీ, కోటు, తలపాగా ధరించి ఓ చేతిలో కత్తి, మరో చేతిలో తుపాకీ , భుజాన నాణాల సంచి వేలాడుతూన్న అతడిని గంటం మల్లు దొర అని రాజు గారి ముఖ్య అనుచరుడని, అతని వయస్సు ముప్పది అని తెలుసుకున్నాడు ఆ యువకుడు.

మిగతా నలుగురు అనుచరులు ధోవతీ, తలపాగా మాత్రమే ధరించి , చెప్పులు కూడా లేకుండా నిలబడి ఉన్నారు. వారిలో అందరూ యువకులే.. ఒకతను మాత్రము యాబది ఏళ్ళు వయసు ఉన్నా చురుగ్గా ఉన్నాడు. అందరి వద్దా పదునైన కత్తులు, విల్లంబులు, తుపాకులు కూడా ఉన్నాయి.

మిగతా అనుచరులు అందరూ కత్తులు, విల్లంబులు ధరించి ఉన్నారు.

రాజు గారు గొప్ప తపస్సంపన్నుడని , అమిత తేజస్సుతో ఉన్న ఆయన్ని అనేక జనులు పాదములు త్రాకి మ్రొక్కిరి. అక్కడకు వచ్చిన జనులందరికీ అల్లూరి వారి దేశ స్వతంత్ర ప్రాముఖ్యాన్ని తెలుగు మరియు ధారాళంగా ఆంగ్ల భాషలో వివరించి చెప్పారు. అప్పుడా యువకుడు మీరు ఎంతసేపు ఇచట ఉండెదరు అని ప్రశ్నించెను.

అల్లూరి నేను మరో రెండు గంటలు ఇక్కడ ఉండెదను. పోలీసులు నా వివరాలు తంతి ద్వారా తెలిపిన కాకినాడలో ఉన్న ఆఫీసర్లు ఇక్కడకు మోటారు వాహనాల మీద రావడానికి రెండున్నర గంటలు పైగా పట్టును. అప్పటికి మేము క్షేమముగా ఇక్కడ నుండి వెళ్లిపోయెదము.

మీరు ఇచట నుండి ఎక్కడకు వెడుతున్నారు?

అల్లూరి- మేము ఎపుడు ఎక్కడ ఉండాలి, మకాం వాటిని ఎన్నడూ నిర్ణయించుకోము (నవ్వుతూ చెప్పెను).

మీరు ఇక్కడికి ఏల వచ్చితిరి?

అల్లూరి- మా అనుచరులు కొందరు పొరబాటున నేను ఇచ్చిన సూచనలు పాటించక కాల్పులు జరిపిరి. క్షేమం కోసం మేము వెంటనే మకాం మార్చి ఇక్కడకు వచ్చితిమి.

మీరు ఏ సంకల్పంతో ఈ పితూరి ఉద్యమము నడుపుతున్నారు?

అల్లూరి స్వాతంత్ర్య సిద్ధి కోసం. దౌర్జన్యం చేస్తున్న వారిని అదే రీతిలో వెడల గొట్టిన గానీ స్వతంత్ర సిద్ధి కలుగదు.

ఉద్యమం వల్లే స్వతంత్ర సిద్ధి కలుగునని మీకు నమ్మకము కలదా?

అల్లూరి రెండేళ్లలో స్వతంత్ర సిద్ధి కలుగును.

రెండేళ్లలో స్వాతంత్ర్య సిద్ధి విప్లవ మార్గమున లభించగలదా?

అల్లూరి అవును ..నా అనుచరగణం లెక్కకుమిక్కిలిగా ఉన్నది. జనములో ఇపుడు మిక్కిలి స్వాతంత్ర్య పిపాస ఉంది. కానీ తుపాకులు, మందు గుండ్లు ఉన్నచో వీరిని రెండేళ్లలో తరిమి కొట్టెదము.

ఈ దౌర్జన్యం వల్ల కాల్పులు వీటి వల్ల జన క్షయం కలుగును. జర్మనీ వంటి దేశాలు కూడా ఇపుడు స్వాతంత్ర్య సిద్ధికి అహింసా సిద్ధాంతాన్ని గాంధీ గారు బోధిస్తున్నటుల అనుసరిస్తున్నారని వింటున్నాము. శాంతి మార్గం మంచిదని అందరూ నమ్ముతున్నారు కదా?

అల్లూరి అహింసా పరమోధర్మ సూక్తి మంచిదే కానీ దాని పూర్తి అర్థం మార్చి వేశారు. ప్రజలు ఆకలితో బాధింపబడుతూ చస్తూ ఉంటే అహింసా సిద్ధాంతానికి మడికట్టుకు కూర్చోవడం మీద నాకు నమ్మకం లేదు. హింసా సిద్ధాంతాన్ని నమ్మితే జనులు ఎక్కువగా చనిపోవుదురేమో. ఇంతకు మునుపు మీ అనుచరుల పరిస్థితి ఎలా ఉండెను?

అల్లూరి నా అనుచరులు తక్కువ అయినా, మిక్కిలి ధైర్యం కలిగిన, పోరాట పటిమ కలిగిన వారు. మేము ఆరు యుద్ధాలు చేసి ఆంగ్లేయ ముష్కరులను తరిమికొట్టాము. ఇది చివరి యుద్ధం, ముగిసింది, అని కొందరు అనుచరులు ఏమరుపాటుతో నిద్రపోవుచు ఉండగా, పోలీసులు కాల్పులు జరిపిరి. పోలీసుల సంఖ్య మిక్కిలిగా యున్నది. మా అనుచరులు కొందరు అడవిలోకి అప్పటికే వెళ్లిపోయిరి.. నా మీద కూడా కాల్పులు జరిపారు. పరుపు అడ్డం పెట్టుకుని నేను తప్పించుకుని అనుచరుల ప్రాణాలు పోకుండా తప్పించుకుని సుదీర్ఘంగా ఉన్న కొండ సానువుల్లోకి వెళ్లిపోయాము. నాలుగు నెలలు అక్కడ వారికి శిక్షణ కొనసాగించాము.

అపుడు మీరేమి చేసిరి?

అల్లూరి నా అనుచరులకు శిక్షణ ఇస్తూ మిగతా సమయములో తపస్సు చేసితిని.

గయలో జరిగిన కాంగ్రెస్ మహా సభలో మీరు ఉంటిరని కొందరు చెప్పుకున్నట్టు తెలిసింది. అది నిజమేనా.

అల్లూరి -ఆ సమయంలో నేను అడవిలో ఉన్నాను. నా స్థూల శరీరము అక్కడికి వెళ్లలేదు గానీ. సూక్ష్మ శరీరం వెళ్ళింది. (అనేక ఇతర ప్రాంతాల్లో జరిగిన సంఘటనలు సైతం నాకు తెలుసు అంటూ గయలో ఆనాడు కాంగ్రెస్ సభలో జరిగిన సంఘటనలు, దేశములో ఇతర ప్రాంతాల్లో జరిగిన అనేక ఇతర సంఘటనలు పూసగుచ్చినట్టు చెప్పెను)

ఈ రాజకీయ సంఘటనలు, ఉత్తర దేశంలో జరిగినవి, జరుగుతున్నవి మీకు ఎలా తెలుసు?

అల్లూరి -దానికి తగ్గ ఏర్పాట్లు నాకు ఉన్నవి.

నవ్వుతూ సత్రం వద్ద ఉన్న నీటిలో అరగంట పైగా చల్ల నీటిలో అనుచరులు నీటిని తోడి పోస్తూ ఉండగా స్నానం చేసి, జపము చేసికొనెను. వారెవ్వరూ ఏమియునూ తినలేదు. వేగముగా అక్కడకు దూరంగా ఉన్న శంఖవరం అడవిలోకి అనుచరులతో రాజుగారు పోలీసులు రాక మునుపు వెడలిపోయిరి. (-మాశర్మ)

## పిల్లల ఎదుగుదల కంటే, దాని వెనక ఉన్న తల్లిదండ్రుల త్యాగం గొప్పది

("పుష్పం చేసిన త్యాగ సంపద... ఫలము నందు ఇమిడి ఉంటుంది" అంటాడు.. రవీంద్రనాథ్ ఠాగూర్. నిజమేకదా!

తిరుపతి... శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటిలో అవంతిక M.B.A. పూర్తిచేసింది.. ఒకరోజు ఆమె ఒక Multi National Companyలో జరిగే ఇంటర్వ్యూకి వెళ్ళింది.. పోటీ బాగా ఎక్కువగానే ఉంది.. అంతకు ముందు జరిగిన రెండు రౌండ్లలో అర్హత సాధించిన వారందరూ హాల్లో కూర్చుని ఉండగా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వచ్చారు. వారిని మరికొన్ని అంశాల్లో పరీక్షించారు. అందులో కూడా పాసై, ఫైనల్ రౌండుకు సెలెక్ట్ అయిన వారిని ఉద్దేశించి... "మీరందరూ ఈరోజు ఇక ఇంటికి వెళ్ళండి. రేపు మరలా ఇదే టైమ్ కి రావాలి. కానీ, వచ్చేటప్పుడు మిమ్మల్ని బాగా ప్రభావితం చేసిన, లేదా మీకు స్ఫూర్తినిచ్చిన, లేదా మీరు రోల్ మోడల్ అనుకుంటున్న, లేదా మీకు బాగా నచ్చిన వ్యక్తి ఫొటో తీసుకుని రండి." అని చెప్పి వెళ్ళిపోయాడు.

ఆతరువాత రోజు వాళ్ళంతా తమకు నచ్చిన వారి ఫొటోలు తెచ్చిచ్చారు. ఆ ఫొటోస్ ఒకదాని తరువాత మరొకటి ప్రొజెక్టర్ లో వస్తున్నాయి.. వాటిలో సినిమా హీరోలు, చరిత్రలో ప్రముఖంగా నిలిచిన నాయకులు, ప్రఖ్యాత శాస్త్రవేత్తల ఫొటోస్ ఉన్నాయ్.. ఇక మన అవంతిక వంతు వచ్చింది.. పొడవైన చీపురు పట్టుకుని రోడ్లు ఊడుస్తున్న వ్యక్తి ఫొటో వచ్చింది.. హాల్లో ఉన్న అందరూ నిశ్చేష్టులై ఒకరి మొహం ఒకరు చూసుకుంటున్నారు. ఆశ్చర్య పోయిన డైరెక్టర్ అవంతికతో... "ఎందుకిలా ఈ ఫొటో పెట్టావు?" అన్నాడు.

ఆమె లేచి, నిలబడి గొంతు సవరించుకుని, "ఆయన నా తండ్రి.. జీవితం ఆయన పట్ల దయ చూపలేదు. కానీ, మా నాన్న ఎప్పుడూ కష్టపడి పని చేస్తూ నాకు ఏ లోటూ రానివ్వలేదు.. నా చిన్న వయసులో మా అమ్మ చనిపోయింది. అయినా, నా కోసం ఆయన మళ్ళీ పెళ్ళి చేసుకోలేదు.." ఇంతలో గొంతు బొంగురు పోయి, కాసేపు ఆగింది. అక్కడున్న ఎవ్వరికీ నోట మాట రాలేదు .. వెంటనే సర్దుకొని, ఆమె చిరునవ్వుతో ఇలా కొనసాగించింది. "నా దృష్టిలో నాకు మానాన్నే గౌరవించదగ్గ గొప్ప వ్యక్తి ఇంకో సంగతి తెలుసా! నేను ఈ రోజు ఇంతమంది ముందు ఈ ఫొటో ఇచ్చానని తెలిస్తే, ఆయన చాలా బాధ పడతాడు. ఎందుకంటే, మానాన్న ఎప్పుడూ అంటూ ఉంటాడు, 'తల్లీ నువ్వు ఒక స్వీపర్ కూతురిని అని ఎక్కడా చెప్పవద్దు'ని.. అలా చెబితే అది నా ఉద్యోగ జీవితం మీద ప్రభావం చూపిస్తుందని మా నాన్న భయం.. అయితే నాకు మాత్రం అది ఇష్టం లేదు. నేనొక స్వీపర్ కూతురునైనందుకు ఎంతగానో గర్విస్తాను.. నాకు నిజంగా స్ఫూర్తినిచ్చే వ్యక్తి ఎవరంటే అది మానాన్నే.

అందుకే మానాన్నే నా హీరో.. నాకొచ్చే జీతంలో కుడివైపున ఎన్ని సున్నాలున్నాయన్నది ముఖ్యంకాదు.. నమ్మకంతో, నిబద్ధతతో, అంకిత భావంతో పని చేసినప్పుడు ఎంత వచ్చిందన్నదే ముఖ్యం.." అంతే.... బాస్ లేచి నిలబడి రెండు చేతులతో మెల్లగ చప్పట్లు చరిచాడు. అతని మొహంలో సంతృప్తితో కూడిన నవ్వు... అది చూసి అక్కడున్న వారంతా అప్రయత్నంగానే లేచి ఆమెవైపు అభినందన పూర్వకంగా చూస్తూ... చప్పట్లు చరిచారు.

పిల్లలు తల్లిదండ్రుల త్యాగాలను గుర్తించాలి, ఇలానే అభినందించాలి.


# శ్వాసకోశ వ్యాధులకు ఉపశమనం

- 40 సంవత్సరాలు పైబడిన ప్రతీ ఒక్కరికి రక్తాన్ని సక్రమంగా ప్రసరించేలా చూసుకునే అవసరం ఉంది.
- మీ రక్తం నిర్ణీత వేగంతో శరీరంలోని ప్రతీ భాగానికి అందేలా చూసుకోవాలంటే మీకు వివిధ వన మూలికలతో కూడిన ప్రత్యేక ఔషధం సేవించవలసిన అవసరం ఉంది.




# కార్డోరియం ప్లస్

కావల్సిన వారు సంప్రదించండి:

9393949347

మన రక్త ప్రసరణను సమతుల్యం చేయడమే కాకుండా గుండెలోని రక్త నాళములు, మెదడు యందలి రక్త నాళములు మరియు శ్వాసకోశముల యందలి నాడులను ధృఢంగా చేస్తుంది. వీటిలో ఉండే అడ్డంకులను త్వరితంగా అరగదీస్తుంది. ఫలితంగా మీరు గుండెపోటు, పక్షవాతం, ఉబ్బసం వంటి వ్యాధులు రాకుండా నివారించుకోగలుగుతారు. ఇప్పటికే బాధపడుతుంటే సంపూర్ణంగా జయించగలుగుతారు.

అన్ని గ్రామాలలోను, పట్టణాలలోను ప్రైవేట్ ప్రాక్టీస్ నిర్వహించే ఆర్ఎంపీ, పీఎంపీ, డీఏఎంపీ, బీఏఎంఎస్, హోమియో, నేచురోపతి, ఆల్టర్నేటివ్ మెడిసిన్, బీపీటీ అర్హతలు కలిగిన వైద్యులు, సాంప్రదాయ మూలికావైద్యం చేయువారు డీలర్‌షిప్ కొరకు సంప్రదించండి.స్వయం ఉపాధి పథకం కింద అలకనందా ఉత్పత్తులు విక్రయించగోరువారు కూడా సంప్రదించండి.

90 రోజుల కోర్సు కేవలం రూ. 2700/- మాత్రమే.

మీరు వాడండి- మిగిలిన వారిచే కూడా వాడించండి.

అందరూ ఆరోగ్యంగా ఉండండి.



జనహిత ట్రస్ట్(రి)

9-3-16, పిఠాపురం కోలని,

విశాఖపట్నం- 530003

ఫోన్: 8247526179

# బాబూ జగ్జీవన్ రామ్ ఆశయాలు టీడీపీతోనే సాధ్యం



**గాజువాక, (విశాఖ సమాచారమ్):** బడుగు,బలహీన వర్గాల ఆశాజ్యోతి బాబూ జగ్జీవన్ రామ్ గారి ఆశయాలు తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం అని మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ ఇంచార్జి "పీలా గోవింద సత్యనారాయణ గారు" అన్నారు. రాష్ట్రంలో రాజ్యాంగ వ్యవస్థలను వైకాపా ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని అన్నారు.బాబూ జగ్జీవన్ రామ్ గారి ఆశయాల సాధన కోసం యువత కృషి చేయాలని కోరారు. ఈ రోజు భారత మాజీ ఉప ప్రధాని "డా"బాబూ జగ్జీవన్ రామ్ గారి 36వ వర్ధంతి సందర్భంగా "అనకాపల్లి పట్టణం, గవరపాలెం, అరుంధతి నగర్ లో ఉన్న వారి విగ్రహానికి ప్రముఖ సామాజిక కార్యకర్త నెల్లి గురుదేవ్ జి గారితో కలిసి పూలమాలలువేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో పార్టీ అర్బన్ జిల్లా ఉపాధ్యక్షులు బివిఎంకె జోగి నాయుడు,రాష్ట్ర ఎస్‌సి సెల్ ప్రధాన కార్యదర్శి సబ్బవరపు గణేష్,పార్టీ నాయకులు బుద్ధ శ్రీనివాసరావు, చదరం శివఅప్పారావు,విళ్లూరి మాధవ,సాలాపు నాయుడు, బుద్ధ భూలోక నాయుడు,గ్యాస్ అప్పారావు,బుద్ధ కాశీవిశ్వనాథం, కనకారావు,వానపల్లి కోటేశ్వరరావు,దళిత నాయకులు పెట్ల నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# రోగులకు సహాయం కోసం ఫ్రంట్‌లైన్ వారియర్స్

**విజయనగరం:** జిల్లా కేంద్రాసుపత్రికి వచ్చే రోగులకు అవసరమైన సమాచారాన్ని, ఇతర సహాయ సహకారాలను అందించేందుకు ఫ్రంట్‌లైన్ వారియర్స్ ను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి ఆదేశించారు. దీనికోసం స్వచ్ఛందంగా ముందుకు వచ్చే రిటైర్డ్ ఉపాధ్యాయులు, ఉద్యోగులు, లేదా ఎన్‌జీఓల సేవలను వినియోగించుకోవాలని సూచించారు. జిల్లా కేంద్రాసుపత్రి సేవల అభివృద్ధిపై, తన ఛాంబర్‌లో బుధవారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. కేంద్రాసుపత్రిలో, ఘోషాసుపత్రిలో సేవలను మరింత మెరుగుపర్చాలని, అదనపు వసతులను కల్పించాలని కోరారు. ప్రజలకు మరింత సౌకర్యంగా ఉండేందుకు, ఎస్‌ఆర్‌సిలను పిహెచ్‌సి, లేదా సిహెచ్‌సిల్లో ఏర్పాటు చేసేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని సూచించారు. దీనికోసం చురుకైన అంగన్‌వాడీ కార్యకర్తలకు తగిన శిక్షణ ఏర్పాటు చేయాలన్నారు.

**రెండు స్కానింగ్ యంత్రాల ఏర్పాటు** : జిల్లా కేంద్రాసుపత్రిలో అదనంగా రెండు స్కానింగ్ యంత్రాలను ఏర్పాటు చేయడానికి కలెక్టర్ ఆమోదం తెలిపారు. కొత్త యంత్రాల కొనుగోలుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. కేంద్రాసుపత్రిలో కేన్సర్ స్క్రీనింగ్, డి-అడిక్షన్ సెంటర్ తదితర మరిన్ని సేవలను అందించేందుకు 2000 చదరపు అడుగుల విస్తీర్ణంలో కొత్త భవనాన్ని నిర్మించడానికి కలెక్టర్ ఆమోదం తెలిపారు. దీనికోసం తగిన స్థలాన్ని గుర్తించి, నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు.

**కేంద్రాసుపత్రిలోనే కేనర్స్‌కు చికిత్స** : జిల్లా కేంద్రాసుపత్రిలో కేనర్స్ వ్యాధికి చికిత్స ఇస్తున్నట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సీతారామరాజు చెప్పారు.

# నేషనల్ హైవేపై దుకాణాల ఎదురుగా వాహనాలు నిలుపరాదు.. సీఐ పెదిరెడ్ల



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** పరవాడ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ మ్రిపాలెం నుండి మారేడు పూడి జంక్షన్ వరకు వున్న నేషనల్ హైవే, -16 పైన రోడ్డుకు ఆనుకుని ఉన్న మెకానిక్ షాప్, హోటల్స్, ట్రాన్స్ పోర్ట్ ఆఫీస్ ఎదురుగా వాహనాలు నిలపటం వలన పలు ప్రమాదాలు, ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడుతుంది కావున ఇకపై మీరు నడుపుతున్నా హోటల్స్ ఆఫీసు ఎదురుగా రోడ్డుపైన వాహనాలు నిలిపి ఉన్నచో వాటికి మీరే బాధ్యత వహించాలని, మీపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పరవాడ పెది రెడ్ల ఈశ్వర రావు ఒక ప్రకటనలో తెలిపారు. వాహనాలను కేవలం పార్కింగ్ ప్రదేశంలో, బస్ బే, లారీ బె నందు మాత్రమే నిలుప వలెను అని అన్నారు.

# పట్టణ పశు వైద్యశాలలోఘనంగా జునోసిస్ డే



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** పట్టణ పశుసంవర్ధక శాఖ విజయరామరాజుపేట పశు వైద్యశాల లో బుధవారం జునోసిస్ డే ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ రవి పటాన్ శెట్టి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జెడి ప్రసాద్ రావు తో మాట్లాడుతూ ప్రతి సంవత్సరం రాష్ట్ర వ్యాప్తంగా జులై 6 తారీఖున పశు వైద్యశాలలో పశువుల నుండి మనుషులకు వ్యాధులు రాకుంట అవగాహన సదస్సు నిర్వహిస్తూ, పశువులకు వ్యాక్సిన్లు వేస్తున్నామని అని తెలియజేశారు. పిల్లల పెంచుకునే కుక్కలకు ప్రతి ఒక్కరూ వ్యాక్సిలు వేయించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏడి బి సౌజన్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పలకా యశోదరవి, కార్పొరేటర్ మందపాటి సునీత జానకిరామరాజు, వైద్యులు భాను బాబు, జిబి శ్యామల, చైతన్యమణి, తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా శ్యాం ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** తగరపువలస మండలం అధ్యక్షులు శిరపు రామలక్ష్మి ఆధ్వర్యంలో శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాల వేసి శిరపు రామలక్ష్మి మాట్లాడుతూ 1901వ సంవత్సరం జూలై 6న జన్మించిన శ్యాంప్రసాద్ ముఖర్జీ ప్రముఖ జాతీయవాద నేతలలో ముఖ్యుడు. హిందూ మహాసభ, రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ సభ్యుడైన ముఖర్జీ1951లో జనసంఘ్‌ను స్థాపించి ఆ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడిగా రెండు సంవత్సరాలపాటు పదవీ బాధ్యతలు చేపట్టారు. భారతదేశం లో ఆర్టికల్ 370 వ్యతిరేకించిన మొట్టమొదటి వ్యక్తి ముఖర్జీ దేశమంతా ఒకటే జెండా ఒకటే రాజ్యాంగం ఒకరే ప్రధానిమంత్రి ఉండాలని అహర్నిశలు కృషి చేసిన మహోన్నతమైన వ్యక్తి అంటూ వారికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో మండలం ప్రధాన కార్యదర్శి కురుమెళ్ల కవిత, సెక్రటరీ విజయ, ఎస్.సి మోర్చా అధ్యక్షులు రేఖ కరుణ, వైస్ ప్రెసిడెంట్ తోనాంగిరాము, కురుమెళ్ల వెంకటేశ్వర రావు సోషల్ మీడియా కో కన్వీనర్ ధరణి కార్యవర్గ సభ్యులు గుజ్జు నర్సుబాయి నీలిమ భార్గవ్ అరుణ నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కలెక్టర్ ఆఫీస్ వద్ద మహాధర్నాను జయప్రదం చేయండి



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ ప్రజలు సమస్యల పరిష్కారానికై కలెక్టర్ ఆఫీస్ వద్ద మహా ధర్నా జయప్రదం చేయండి. స్టీల్ ప్లాంట్ ప్రభుత్వ రంగం ప్రైవేట్ పరం చేయరాదు. 296, 388 జీవోలు పునరుద్ధరించి ఇల్లు పట్టాలు లేని వారందరికీ ఇల్లు పట్టాలు ఇవ్వాలి. టిడ్కో ఇల్లు కోసం డీడీలు కట్టిన వారందరికీ ఇల్లు కేటాయించాలి. అక్రమంగా తొలగించిన పెన్షన్లు రేషన్ కార్డులు వెంటనే పునరుద్ధరించాలి. అర్హులైన వారందరికీ కొత్త పింఛన్లు రేషన్ కార్డులు వెంటనే మంజూరు చేయాలి. సింహాచలం పంచ గ్రామాల సమస్య గాజువాక ఇనాం భూములు పరిష్కారం చేయాలి. గంగవరం పోర్టు విశాఖ డైరీ ఇతర సంస్థల నుండి వచ్చే కాలుష్యాన్ని అరికట్టాలి. మోడీ ప్రభుత్వం వంట గ్యాస్ పెట్రోల్ డీజిల్ జగన్ ప్రభుత్వం పెంచిన కరెంటు ఆర్టీసీ చార్జీలు నిత్యావసర ధరలు తగ్గించాలి. చెత్త పన్ను చట్టవిరుద్ధం దీన్ని వెంటనే రద్దు చేయాలి. ప్రజలపై బెదిరింపులు ఆపాలి. ఆస్తి విలువ ఆధారిత ఇంటి పనులు అక్రమ పెనాల్టీలు రద్దు చేయాలి. అర్బన్ ల్యాండ్ సీలింగ్ పేరుతో ప్రజలపై అదనపు భారం రద్దు చేయాలి. మురికివాడలు కొండవాలు ప్రాంతాలలో త్రాగునీరు కాలువలు మెట్లు రక్షణ గోడలు విద్యుత్ సదుపాయాలు కల్పించాలి. పై సమస్యలు అన్ని పరిష్కారం చేయాలని 11 తేదీనాడు విశాఖ కలెక్టర్ ఆఫీస్ వద్దకు మహాధర్నా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జరుగుతుంది. కాబట్టి ప్రజలందరూ వేలాదిగా తరలి రావాలని చిట్టివలస సి ఐ టి ఆఫీస్ వద్ద గోడ పత్రిక రిలీజ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్ ఎన్ మూర్తి, రవ్వ నర్సింగ్ రావు, ఎస్ అప్పలనాయుడు, డి బాబాజీ పాల్గొన్నారు.

# మూడు నాలుగు ఐదు తరగతులను ఉన్నత పాఠశాలల్లో విలీనం చేయడం తగదు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** నూతన విద్యా విధానం రద్దు చేయాలని కోరుతూ అనకాపల్లి పార్లమెంట్ అధ్యక్షుడు బుద్ధ నాగ జగదీశ్వరరావు ఈరోజు ఉదయం జిల్లా కలెక్టర్ కార్యాలయం కు వెళ్లి జిల్లా కలెక్టర్ రవి సుభాష్ పట్టాన్ శెట్టి కు మెమోరాండం ఇచ్చారు. ఈ సందర్భంగా నాగ జగదీష్ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన విద్యా విధానం విద్యా వ్యవస్థను నిర్వీరం చేసేలా ఉందని తక్షణమే దీని రద్దు చేయాలని తెలుగుదేశం పార్టీ డిమాండ్ చేస్తుందని నాగ జగదీష్ అన్నారు. నూతన విద్యా విధానాన్ని వాళ్ల రాష్ట్ర ప్రభుత్వాలు వ్యతిరేకిస్తుండగా అత్యుత్సాహంతో పూనుకుందని నాగ జగదీష్ ఘాటుగా విమర్శించారు. అందులో భాగంగానే ప్రాథమిక పాఠశాలకు చెందిన 3,4,5 తరగతులను సమీప ఉన్నత పాఠశాలలో విలీనం చేస్తున్నారని ఇది సరైన విధానం కాదని దీనిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు తీవ్రంగా వ్యతిరేకించడం వల్ల పలుచోట్ల ఆందోళన చేపట్టడం జరుగుతున్న ప్రభుత్వంలో కదలిక లేదని తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చేందుకు సభలో సమావేశాలు నిర్వహిస్తామని విద్యార్థులకు విద్యార్థి తల్లిదండ్రులకు అండగా ఉంటామనినాగ జగదీష్ తెలిపారు. ప్రాథమిక పాఠశాలలో ఉన్న సౌకర్యాలు ఉన్నత పాఠశాలలో లేవని ఒక కిలోమీటర్ నుంచి మూడు కిలోమీటర్ల ప్రాంతం లో ఉన్న ఉన్నత పాఠశాలకు నడుచుకుంటూ వెళ్లడం వల్ల అలసటతో విద్యార్థులు స్కూల్ కి వెళ్ళమని తల్లిదండ్రులకు మోరం చేస్తున్నారని దీనివల్ల ప్రాథమిక విద్యకు విద్యార్థులు దూరమయ్యే పరిస్థితి ప్రభుత్వం కల్పించిందని అనకాపల్లి పార్లమెంటు పరిధిలో ఉన్న సమస్యలను జిల్లా కలెక్టర్కు వివరిస్తూ మెమోరాండం ఇవ్వడం జరిగిందని తక్షణమే చర్యలు తీసుకోవాల్సిందిగా కలెక్టర్ కోరామని నాగ జగదీష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాదంశెట్టి నీలాబాబు ధనాల విష్ణు చౌదరి ధనాల విష్ణు చౌదరి సురే సతీష్ విల్లూరి రమణబాబు కలెక్టర్ కి మెమోరాండం ఇచ్చే కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గోమంగి మండలం ఏర్పాటు చేయాలని అల్లూరి జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** పెదబయలు/ గోమంగి మండల మండల కేంద్రం గా ప్రకటన చేయాలని గోమంగి మండల సాధన సమితి అధ్యక్షుడు సల్లంగి ఉమామహేశ్వరరావు డిమాండ్ చేశారు, మంగళవారం గోమంగి పర్యటన కు వచ్చిన జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ కి వినతిపత్రం అందజేశారు మండల సాధన సమితి ఆధ్వర్యంలో వారు కలెక్టర్ ని కలసి జిల్లా కలెక్టర్ తో మాట్లాడుతూ

గోమంగి లో మండలం ఏర్పాటు చేయాలని కలెక్టర్ కి అభ్యర్థన చేశారు, ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రం నూతనంగా మండలాల ఏర్పాటు లో భాగంగా 1983లో అప్పటి ప్రభుత్వాలు మండలాలు ఏర్పాటు చేసే క్రమంలో రోడ్డు సౌకర్యం కనెక్టివిటీ ఉన్న ప్రాంతాలకు మాత్రమే మండల కేంద్రాలుగా ఏర్పాటు చేయడం జరిగింది. అందులో భాగమే ఒరిస్సా బోర్డర్ కి ఆనుకొని ఉన్న పెదబయలు ను మండల కేంద్రంగా ఏర్పాటు చేయడం జరిగింది. మండలానికి కేంద్రబిందువైన 17 పంచాయతీలు ఆనుకొని ఉన్న గోమంగి ని మండలం ఏర్పాటు చేయాలనిలి గత 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం పోరాట ఫలితమే మారుమూల ప్రాంతాలకు రోడ్డు బస్సు సౌకర్యం , విద్యుత్, గోమంగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, గోమంగి మినీ గురుకులం సాధించుకున్నాం . ఇంకా మారుమూల ప్రాంతాల రోడ్డు ,విద్యా, వైద్యం. అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంది. మారుమూల ప్రాంతాల అభివృద్ధి జరగాలంటే గోమంగి మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని, కలెక్టర్ గారికి వివరించారు, అదేవిధంగా గోమంగి ని కేంద్రంగా తీసుకొని అటు పెదబయలు వెళ్లాలన్నా సుమారు 35 కిలోమీటర్లు. జి.మాడుగుల వైపు వెళ్లాలన్న 35-కిలోమీటర్లు. ముంచంగిపుట్టు వెళ్లాలన్న 35 కిలోమీటర్లు దూరం. అదేవిధంగా ఒరిస్సా అయినటువంటి సీలేరు, చిత్రకొండ వైపు వెళ్లాలన్న 30-50 కిలోమీటర్లు సుదూర దూర ప్రయాణం చేయవలసి వస్తుందన్నారు, మారుమూల ప్రాంతాల అభివృద్ధి జరగాలంటే, రోడ్లు విద్య వైద్యం గిరిజనులకు అందాలంటే, లిగోమంగి లో మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందించారు, ఈ సందర్భంగా కలెక్టర్ గారు సానుకూలంగా స్పందించి గోమంగిని మండల ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని కలెక్టర్ హామీ ఇవ్వడం జరిగింది. అదేవిధంగా పెద్ద కోడపల్లి వయా కిముడుపల్లి గోమంగి వరకు కనెక్టివిటీ రోడ్డు పూర్తిచేయాలని, మరియు గోమంగి బిఎస్ఎన్ఎల్ సెల్ టవర్ సిగ్నల్స్ సరిగా లేకపోవడంతో గవర్నమెంట్ సంక్షేమ పథకాలకు ఈ కేవైసీ ఆన్లైన్ చేసుకోవాలన్న ఆ ప్రాంత గిరిజనులు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలపడం జరిగింది ఈ కార్యక్రమం లో గోమంగి మండల సాధన సమితి గౌరవ అధ్యక్షులు కూడ బొంజుబాబు. సాధన సమితి అధ్యక్షులు సల్లంగి ఉమామహేశ్వరరావు. ఉపాధ్యక్షులు కూడ రాధాకృష్ణ. అధికార ప్రతినిధి కొమ్మ అనంత పద్మనాభం. గోమంగి సెగ్మెంట్ ఎంపీటీసీ పుర్సకరి భాస్కరరావు, మాజీ సర్పంచ్ పాంగి సింహాచలం. సాధన సమితి . మరియు శెట్టి మత్స్య రాజు బుక్క రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# అనకాపల్లిలో ఘనంగా డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** పట్టణంలో ఆర్టీసీ కాంప్లెక్స్ వద్దనున్న బిజెపి అనకాపల్లి జిల్లా పార్టీ కార్యాలయంలో డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ 121వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యఅతిథి జిల్లా ఇంచార్జ్ ఎస్వీఎస్ ప్రకాష్ రెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ గండి సత్యనారాయణ డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు డాక్టర్ వెంకట సత్యనారాయణ రావు మాట్లాడుతూ శ్యాం ప్రసాద్ ముఖర్జీ ఆశయాలను మన ప్రియతమ ప్రధానమంత్రి అయిన నరేంద్ర మోడీ ఆచరణలోకి తీసుకువచ్చారని అన్నారు. జాతీయ విధానాన్ని బలోపేతం చేసే విధంగా జన సంఘ్ పార్టీని స్థాపించి మొదటి అధ్యక్షుడిగా దిగ్విజయంగా పార్టీని ముందుకు నడిపించారని చెప్పారు. డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ గారి ఆశయాలను ఈతరం యువత అంతా వారి అడుగుజాడల్లో నడవాలని ప్రతీ కార్యకర్త మీ బూత్ పరిధిలో పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేయాలి అన్నారు.




**ఈస్ట్ కోస్ట్ రైల్వే**

టెండరు నెం. SANDT_RAILNET_VSPS

పని పేరు: వాల్తేరు డివిజన్‌లోని విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ సైడింగ్ (VSPS), గేటు జంక్షన్, సెంట్రల్ సిక్ లైను, RYD యార్డు FPY మరియు RMUY ప్రదేశము లందు రైల్ నెట్ కనెక్టివిటీ ఏర్పాటు చేయుట.

ప్రకటిత విలువ: ₹ 13,43,220/-, బయానా: ₹ 26,900/-, పని పూర్తి చేయు కాలం: 6 నెలలు.

బిడ్డింగ్ ప్రారంభ తేది: 08.07.2022.

టెండరు ముగింపు తేదీ మరియు సమయం: 22.07.2022న 1500 గంటలకు

ఈ టెండరునకు మాన్యువల్ ఆఫర్లు అనుమతించరు మరియు ఏదైన అట్టి మాన్యువల్ ఆఫర్ అందినచో తిరస్కరిస్తారు.

పై ఇ-టెండరుకు సంబంధించిన పూర్తి సమాచారం ఇ-టెండరు డాక్యుమెంట్లతో పాటు http://www.ireps.gov.in వెబ్‌సైట్ నందు లభిస్తాయి.

సీనియర్ డివిజనల్ సిగ్నల్ & టెలికాం ఇంజనీరు, వాల్తేరు

PR-266/N/22-23


# కేబిఏ స్టేడియంలో ఘనంగా ప్రపంచ బ్యాడ్మింటన్ దినోత్సవం



**చోడవరం, (విశాఖ సమాచారమ్):** స్థానిక చోడవరం కే బి ఏ ఇండోర్ స్టేడియంలో ప్రపంచ బ్యాడ్మింటన్ దినోత్సవం సందర్భంగా ముఖ్యఅతిథిగా ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు సత్యనారాయణ గారు పాల్గొనగా పెద్ద ఎత్తున క్రీడాకారులు పాల్గొని కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు ఈ సందర్భంగా కెవిఎస్ స్టేడియం అధినేత వంకాయల వసంత కృష్ణ మాట్లాడుతూ భవిష్యత్తులో చోడవరం నుంచి మెరుగైన క్రీడాకారులను తీర్చిదిద్దడమే కెవిఎస్ స్టేడియం యొక్క ముఖ్య ఉద్దేశం అని తెలియజేయడం జరిగింది చోడవరంలో బ్యాడ్మింటన్ ని అభివృద్ధి చేయడానికి సతవిధాలా ప్రయత్నం చేస్తానని దానికి చోడవరంలో ఉన్నటువంటి క్రీడాకారులు పెద్దలు ప్రోత్సహించాలని ఈ సందర్భంగా కోరడమైనది. ఈ కార్యక్రమంలో నానాలు, ప్రసాద్, నర్సింగ్, గణేష్ డిఫెన్స్ అకాడమీ డైరెక్టర్ పుల్లేటి గణేష్ పలువురు పాల్గొన్నారు.

# జగన్నాథ స్వామిని దర్శించుకున్న మార్కెట్ కమిటీ చైర్మన్ యశోద రవి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** శ్రీ జగన్నాథ స్వామి రథోత్సవంలో భాగంగా స్థానిక రైల్వే స్టేషన్ గూడ్స్ షెడ్ వద్ద నున్న ఇంద్రద్యుమ్న మందిరంలో కొలువైన శ్రీ సుభద్ర బలబద్ర సమేత జగన్నాథ స్వామి వారు బుధవారం భక్తులకు పరశు రామావతారంలో దర్శనమిచ్చారు. అనకాపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పలకా యశోద, రవి దంపతులుస్వామివారి నిదర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయానికి వచ్చిన రవి దంపతులకు ఆలయ అధికారులు ఘనంగా స్వాగతం పలికి, స్వామివారి దర్శనం అనంతరం వారినిఘనంగా సత్కరించారు.ఆలయ ఈవో జివి రమాబాయి, ఆలయ అర్చకులు బంకుపల్లి సత్యనారాయణ, భక్తులు ప్రజలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రీ సర్వే తో స్పష్టమైన సరిహద్దులు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** రీ సర్వే తో భూముల సరిహద్దులు స్పష్టంగా నిర్ధారించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి తెలిపారు. బుధవారం ఆయన కసింకోట మండలంలోని ఉగ్గినపాలెం గ్రామంలో జరుగు తున్న రీ సర్వే పనులను పరిశీలించారు. సర్వే పనులు వేగంగా పూర్తి చేయాలని, రీ సర్వే మూలంగా కలిగే లాభాల పై రైతులకు పూర్తి అవగాహన కలిగించాలని అధికారులను ఆదేశించారు. పూర్తి కచ్చితత్వంతో సర్వే నిర్వహించాలన్నారు. అందరూ తమ భూములు సర్వే చేయడంలో రెవెన్యూ అధికారులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి చిన్ని కృష్ణ, డివిజనల్ సర్వే ఇన్స్పెక్టర్ బాబురావు, సర్వేయర్ దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణం తొలగించిన రెవెన్యూ అధికారులు

### వార్తకు స్పందన



పరవాడ, (విశాఖ సమాచారమ్): పరవాడ రెవెన్యూ సర్వే నెంబర్ 241 లో ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణం విశాఖ సమాచారం పేపర్ లో వచ్చిన వార్త కు స్పందించిన రెవెన్యూ అధికారులు, బుధవారం తహసిల్దార్ ఆదేశాల మేరకు ఆర్ ఐ రామారావు, విఆర్వో కమల తమ సిబ్బందితో వెళ్లి అక్రమ నిర్మాణం గోడను తొలగించారు. ఇటుపై అక్రమ నిర్మాణాలు చేపడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని విద్యా సంస్థ యాజమాన్యాన్ని హెచ్చరించారు.

## డా,శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ కి బీజేపీ గిరిజన మోర్చా ఘన నివాళులు



పాడేరు, (విశాఖ సమాచారమ్): విశాఖపట్నం జిల్లా విశాఖపట్నం బీజేపీ పార్టీ కార్యాలయంలో బీజేపీ జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షులు మురళి మోహన్ రాజు ఆధ్వర్యంలో మంగళవారం కీ" శే డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ గారి 121 జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలతో నివాళు లు అరిపించడం జరిగింది. ఈ కార్యక్రమం ఉదేశ్యంచి బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు మాట్లాడుతూ ఆయన యొక్క ఆశయాన్ని మరియు సిద్దాంథాని ప్రతి కార్యకర్త పట్టించి పార్టీని ముందుకి తీసుకొని వెలని కొరడామైనది.ఆయన యొక్క సిద్ధాంతం ఒక్క జెండా,ఒక్క ప్రధానమంత్రి నినాదాన్ని శ్రీ గౌ" నరేంద్రమోదీ అధికారాం వచ్చిన వెంటనే జమ్మూకాశ్మీర్ రాష్ట్రంలో 370 act, 35A రద్దు చేసి నందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు కురుసా ఉమామహేశ్వరరావు,రాష్ట్ర గిరిజన మోర్చా రాష్ట్ర కోశాధికారి మరియు ఎస్టీ మోర్చా పాలసీ%ర% రిచ్చర్డ్ కన్వీనర్ భి వి భారతి,జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షులు మురళి మోహన్ రాజు ,జిల్లా కార్యదర్శి సుబ్రహ్మణ్యం, జిల్లా ఎస్సి మోర్చా ప్రధాన కార్యదర్శి వెంకటేష్ పాల్గొన్నారు.అదే విధంగా పాడేరు లో జిల్లా బీజేపీ కార్యాలయం అల్లూరి సీతారామరాజు జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్సులు డా రాఘవేంద్రరావు, సల్లా రామకృష్ణ, ఆధ్వర్యంలో డా ,, శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు ,ఈ కార్యక్రమంలో బీజేపీ యువమోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు మత్య కొండబాబు, అబ్బులు ,మహిళ మోర్చా జిల్లా అధ్యక్షురాలు మాత్రమే హాజరయ్యారు.

## గిరి "ప్రదక్షిణ"లో ప్లాస్టిక్ నిషేధం



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఈ నెల 12వ తేదీన జరిగే సింహాచలం అప్పన్న స్వామి గిరి ప్రదక్షిణలో నిషేధిత ప్లాస్టిక్ ను అనుమతించబోమని జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి గిరి ప్రదక్షిణ సందర్భంగా నిషేధిత ప్లాస్టిక్ వినియోగించరాదని అందుకు ప్రజలు, గిరి ప్రదర్శనకు వచ్చే భక్తులు సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. వివిధ స్వచ్ఛంద సంస్థలు, సేవా సంస్థలు భక్తుల కొరకు ఏర్పాటు చేసే ప్రసాద వితరణ, త్రాగునీరు, మజ్జిగ మొదలైనవి ప్లాస్టిక్ వస్తువులతో అందించరాదని, ప్లాస్టిక్ రహితమైన ఆకులు, కాగితపు, స్టీలు గ్లాసులు వినియోగించాలని సూచించారు. వివిధ సేవా సంస్థలు భక్తుల కొరకు ఏర్పాటు చేసే స్టాల్స్, వారి ప్రకటన బోర్డులు ప్లాస్టిక్ రహితమైనవి అయి ఉండాలని సూచించారు. భక్తుల సౌకర్యార్థం పారిశుద్ధ్యం నిర్వహణ, విద్యుత్ దీపాలు, త్రాగునీరు మొదలైన ఏర్పాట్లు జివిఎంసి చేస్తుందని కమిషనర్ తెలిపారు.

## వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో విత్తనాలు పంపిణీ



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో బుధవారం రైతులకు ఖరీఫ్ పంట కు ప్రభుత్వం రైతులకు సబ్సిడీ విత్తనాలు, ఆర్జిఎల్, సాంబామసూరి సుమారు 400 బస్తాల విత్తనాలను 80వ వార్డు ఇన్చార్జ్ కొణతాల భాస్కరరావు పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏఈఓ శివ నాగేశ్వరరావు, అజయ్, రైతు నాయకులు బీశెట్టి కృష్ణ అప్పారావు, కోరుబిల్లి ఆరుద్ర, పెంటకోట సన్యాసినాయుడు, ఎన్ ఎం అప్పారావు, విల్లూరి శేఖర్, రైతులు ప్రజలు పాల్గొన్నారు.

## జూలై 11న కలెక్టరాఫీసు వద్ద జరుగు మహా ధర్నాను జయప్రదం చేయండి



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): మండలాల్లో జనం కోసం సిపిఎం నినాదంతో నెల రోజుల పాటు సిపిఎం పార్టీ ఇంటింటికి వెళ్ళి ప్రజా సమస్యలపై సర్వేలు నిర్వహించింది. ఈ సర్వేల్లో ప్రజానీకం ఎదుర్కొంటున్న అనేక సమస్యలు వెలుగులోకి వచ్చాయి. ఈ సమస్యలను స్థానిక సచివాలయాలు, తహశీల్దార్లకు విన్నవించినా పరిష్కారానికి నోచుకోవడంలేదు. కావున ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు జూలై 11న ఉదయం 10 గంటలకు అనకాపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరుగు మహాధర్నాలో వందలాదిగా పాల్గొని జయప్రదం చేయాలని కోరుతున్నాం.స్వాతంత్ర్యం వచ్చి 75ఏళ్ళు కావస్తున్నా నేటికీ మంచినీరు, రోడ్లు, డ్రైనేజీ, దోమలు వంటి సమస్యలు విలయతాండవం చేస్తున్నాయి. ఇల్లు, ఇళ్ళస్థలాలు, భూ సమస్యలు, శ్మశాన వాటికలాంటి అనేక సమస్యలను ప్రజానీకం ఇంటింటి సర్వేలో సిపిఎం పార్టీ దృష్టికి తీసుకొచ్చారు. అనకాపల్లి జిల్లాలో ఎస్ఇజెడ్లు, ఫార్మా కంపెనీలు వెదజల్లే కాలుష్యం వల్ల ప్రజలు రోగాల బారిన పడుతున్నా ప్రభుత్వాలకు చీమకుట్టినట్లు లేదు. కేంద్ర బిజెపి ప్రభుత్వం రోజురోజుకు పెంచుతున్న నిత్యావసర వస్తువులు, పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. చాలీ చాలని ఆదాయాలతో పూట పస్తులతో కాలం గడుపుతున్నారు. మోడీ ప్రభుత్వం ఏటా 2 కోట్ల ఉద్యోగాల మాట నీటిమూటలుగానే మిగిలిపోయాయి. కరోనా కాలంలో ఉన్న ఉద్యోగాలు పోయి రోడ్డున పడ్డారు. ప్రైవేటీకరణ పేరుతో ప్రభుత్వరంగాన్ని కారుచౌకగా ధనవంతులకు కట్టబెడుతున్నారు. దీనితో ప్రభుత్వ ఉద్యోగాలు ఊసేలేకుండా పోయింది. బిజెపి ప్రభుత్వం ఖాళీ పోస్టులను భర్తీ చేయకుండా నిషేదం విధించింది. అర్హులైన ప్రజలకు వైఎస్ జగన్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు అందడంలేదు. ఉపాధిహామీ కూలీలకు బకాయిలు చెల్లించకపోవడంతో ఉపాధి కూలీల పరిస్థితి దయనీయంగా వుంది. కార్మికులకు కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలని అడుగుతున్నా ప్రభుత్వాలకు చెవిటివాడి ముందు శంఖం వూదినట్లు వుంది. స్థానికులకు 75శాతం ఉద్యోగాలు ఇవ్వాలని వైఎస్ఆర్ ప్రభుత్వం తెచ్చిన జీవో అమలకు నోచుకోవడంలేదు. కావున పై సమస్యల పరిష్కారానికి మనమందరం ఐక్యంగా కదిలి ప్రభుత్వాలపై ఒత్తిడి తేవాలి. దానిలో భాగంగా జూలై 11తేదీ ఉదయం 10 గంటలకు జిల్లా కలెక్టరాఫీసు వద్ద సిపిఎం పార్టీ మహా ధర్నాను నిర్వహిస్తున్నది. ఈ ధర్నాలో వందలాదిగా పాల్గొని జయప్రదం చేయవల్సిందిగా సిపిఎం అనకాపల్లి జిల్లా కమిటీ విజ్ఞప్తి చేస్తోంది. సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి కోటేశ్వరరావుసీపీఎం జిల్లా కమిటీ సభ్యులు వివి శ్రీనివాసరావుసీపీఎం సీనియర్ నాయకులు మల్ల సత్యనారాయణసీపీఎం అనకాపల్లి మండల కన్వీనర్ గంట శ్రీరామ్ మహాధర్నా గోడపత్రికలను ఆవిష్కరించారు.

## ఇ.వి.ఎం గోడౌన్స్‌ను పరిశీలించిన కలెక్టర్



ఆరిలోవ, (విశాఖ సమాచారమ్): డా.ఎ.మల్లిఖార్జున, జిల్లా కలెక్టరు మరియు జిల్లా ఎన్నికల అధికారి బుధవారం ఉదయం చిన గదిలిలో గల ఇ.వి.ఎం గోడౌన్స్‌ను పరిశీలించారు. వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. రాష్ట్ర ఎన్నికల అధికారి ఆదేశముల ప్రకారము ప్రతి 3మాసములకు నిర్వహించు తనిఖీలో భాగంగా ఇ.వి.ఎం లు మరియు వి.వి పాట్ లు బద్రపరచు ఎన్నికల గోదామును పరిశీలించారు. వై.ఎస్.ఆర్ సి.పి ప్రతి నిధులు అప్పలరాజు, శ్రావణ్ కుమార్, టి.డి.పి.ప్రతినిధి వై.సురేష్, బి.ఎస్.పి ప్రతినిధి బి.వి.వి.రామన్, బి.జె.పి. ప్రతినిధి ఎమ్.అప్పారావు, రూరల్ తహసిల్దార్ పాల్ కిరణ్, ఎన్నికల సూపరింటెండెంట్ సుమబాల, సి.హెచ్. మురళీధర్ డిప్యూటి తహసిల్దార్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జగనన్న విద్యా కానుక ఏకేసీ కాలనీలో అందజేసిన 40వ వార్డు కార్పొరేటర్ జీఎన్ఆర్



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): బుధవారం 40వ వార్డు పరిధి ఏకేసీ కాలనీ ఎలిమెంటరీ స్కూల్ లో ముఖ్యఅతిథిగా వార్డు కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావు పాల్గొని జగనన్న విద్యాకానుక ద్వారా బుక్స్ బట్టలు షూస్ బ్యాగులు ఆయన చేతుల మీదుగా అందజేయడం జరిగింది,

వార్డు కార్పొరేటర్ నాగేశ్వరరావు మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం విద్యారంగంలో ప్రవేశపెట్టిన విప్లవాత్మక చర్యలలో భాగంగా చదువును మెరుగుపరుస్తూ విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలాగా ప్రపంచ స్థాయిలో పోటీపడేలా మన పిల్లలను సన్నద్ధం చేసినందుకు, కార్పొరేట్ స్కూళ్ల పిల్లలను తలదన్నేలా ప్రభుత్వ పాఠశాలను విద్యార్థులు సైతం చదువుల రాణించేందుకు వారికి అవసరమైన అన్ని వనరులను కల్పిస్తున్న, ప్రియతమ నేత గౌరవ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గారుకిలి మనందరం ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయులు లివెంకన్న, రాజ్యలక్ష్మిలి విద్యార్థులు వారి యొక్క తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రెండు రోజుల కడప జిల్లా పర్యటనకు వెళుతున్న జగన్



ఏపీ ముఖ్యమంత్రి జగన్ గురు, శుక్రవారాల్లో కడప జిల్లాలో పర్యటిస్తున్నారు. గురువారం ఉదయం తాడేపల్లి లోని తన నివాసం నుంచి గన్నవరం విమానాశ్రయానికి ఆయన చేరుకుంటారు. అక్కడి నుంచి ప్రత్యేక విమానంలో కడప ఎయిర్ పోర్టుకు చేరుకుంటారు. 11 గంటలకు పులివెందులలోని ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ కు చేరుకుని... రెండు గంటల పాటు పులివెందుల మున్సిపాలిటీ ప్రతినిధులతో భేటీ అవుతారు.

ఇక మధ్యాహ్నం ఒంటి గంట నుంచి మూడు గంటల వరకు పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ముఖ్యమంత్రి పాల్గొంటారు. మధ్యాహ్నం 3 గంటలకు వేంపల్లికి చేరుకుంటారు. అక్కడ బాలికలు, బాలుర ఉన్నత పాఠశాలలను ప్రారంభిస్తారు. సాయంత్రం 5.30 గంటలకు ఇడుపులపాయకు చేరుకుంటారు.

శుక్రవారం ఉదయం 8 గంటలకు ఇడుపులపాయలోని వైయస్సార్ ఘాట్ కు చేరుకుని, ఆయన జయంతి సందర్భంగా నివాళులు అర్పిస్తారు. అనంతరం విజయవాడకు తిరుగుపయనమవుతారు.

## జాతీయ ఉషూ పోటీల్లో సిక్కోలు ఖ్యాతి చాటండి



శ్రీకాకుళం: జాతీయ ఉషూ పోటీల్లో పతకాల పంట పండించడం ద్వారా సిక్కోలు ఖ్యాతిని చాటి చెప్పాలని ఒలింపిక్ అసోసియేషన్ రాష్ట్ర, జిల్లా అధ్యక్షుడు, మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్ పిలుపునిచ్చారు. హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రంలో బిలాస్పూర్ లోని లు ను స్పోర్ట్స్ కాంప్లెక్స్ వేదికగా ఈనెల 9 నుంచి 15 తేదీ వరకు 22వ జాతీయ సబ్-జూనియర్స్ బాలబాలికల ఉషూ ఛాంపియన్ షిప్-2022 పోటీలు జరగనున్నాయి. ఈ పోటీలకు శ్రీకాకుళం జిల్లా నుంచి రికార్డు స్థాయిలో 14 మంది ఎంపికయ్యారు. ఈ పోటీల్లో వీరంతా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తరపున ప్రాతినిధ్యం వహిస్తున్నారు. జాతీయ పోటీల్లో పాల్గొనే క్రీడాకారుల బృందం బుధవారం ఇక్కడ నుంచి పయనమై వెళ్లారు. అంతకుముందు వీరిని ధర్మాన కృష్ణదాస్ మబుగాంలోని తన నివాసంలో అభినందించారు. క్రీడాకారులకు ఆర్థిక ప్రోత్సాహకాన్ని అందించారు. క్రమశిక్షణతో ఆడి తుది వరకు పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో తైక్వాండో జిల్లా కార్యదర్శి కొమర భాస్కర్, ఉషూ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డి శివకుమార్, సంఘ ప్రతినిధులు, చంగలరావు, రెడ్డి సాయికుమార్, కొమర మోహన్ కృష్ణ సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు. అలాగే ఒలింపిక్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి పి. సుందరరావు మాస్టారు, పీఈటీల సంఘ నాయకులు అభినందించారు.

**జాతీయ పోటీలకు ఎంపికైన క్రీడాకారులు వీరే:** వివిద బరువు కేటగిరీల్లో బాలుర విభాగంలో కె.సాక్షిత్, డి.లీలామోహన్, పి.ధనుష్ కుమార్, కె.మోక్షిత్, ఎ.ప్రశాంత్ కుమార్, జి. హిమచందన్, ఎ.దేవీప్రసాద్, ఎ.పూర్ణచంద్రరావు, సీహెచ్ లీలామోహన్, ఆర్ నరేంద్ర నాయుడు, జి ధనుష్ కుమార్ ఎంపికకాగా, బాలికల విభాగంలో ఎం.జోషిక, పి.యషిత, జి.లాస్యవర్షిత, ఆర్. తన్మయి ఎంపికైన వారిలో ఉన్నారు.

జనహిత మ్యాట్రిమొనీ
తెలుగు బ్రాహ్మణ వివాహ పరిచయ వేదిక
శ్రీ షిరిడీ సాయిబాబా దేవాలయం, సాయి ఐశ్వర్య రెసిడెన్సీ కోలనీ,
ఖాజాగూడ, హైదరాబాద్- 500089,
మార్గము : డాబాజంక్షన్ నుండి లాంకోహిల్స్ మార్గంలో మహాలక్ష్మి
కోర్టు యార్డు వద్ద ఎడమ వైపు మార్గము చివర దేవాలయం కలదు.

తేది : 24-7-2022,
సమయం : ఉదయం
గం. 10.00 ల నుండి
మధ్యాహ్నం గం. 2.00 వరకు.
భోజన సదుపాయము కలదు.
రిజిస్ట్రేషన్ మరియు వివరముల కొరకు :
9393949345, 8074541283
9030841841 (సాయి గణేష్ : హైదరాబాద్)

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345,
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96526 99699, Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999.